సంపుటి 43 సంచిక 122 నవంబర్ 2019

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



## విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........................................................................2

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమఱ్ఱి ........................................................................3


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు........................................................................5

సర్వం సాయి మయము - మధు బైరెడ్డి ........................................................................10

పాడుతా, తీయగా- పెయ్యేటి శ్రీదేవి........................................................................13

తెలుగింటి కోయిలమ్మ- విజయమాధవి గొల్లపూడి ........................................................................19

హారతిపళ్ళెం - డి. కామేశ్వరి ........................................................................22

స్వర్ణ పుష్పాలంకారము - ఉషా శ్రీదేవి ........................................................................29

పాట నేర్చుకుందామా/పాడుకుందామా........................................................................35

తెలుగు అక్షరాలను ఆంగ్ల ఆల్ఫబెట్ - ఉమామహేశ్ శనగవరపు ........................................................................37

గమ్యం - విజయమాధవి గొల్లపూడి........................................................................40

అమెరిక్వీన్ విక్టోరియా బర్త్ డే బహుమతి - వంగూరి చిట్టెన్ రాజు ........................................................................44

సంగీతనాదామృతం - పద్మ మల్లెల ........................................................................47

బాలవాహిని........................................................................50

నేపాల్ యాత్రా విశేషాలు - షామీర్ జానకీదేవి ........................................................................52

అర్ధ-నారి - ఆలూరి పార్థసారథి........................................................................58

**Telugu Association Inc.**
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగు వెలుగులను విస్తరింపచేస్తున్న వాహిని ప్రియ పాఠకులకు నమస్సులతో నవంబర్ సంచిక మీకు అందిస్తున్నాము.

పవిత్ర కార్తీకమాసంలో ప్రత్యేకమైన పూజలు, ఉపవాసాలు, శివారాధనతో, దీపారాధనతో గృహాలు కళకళలాడుతూ ఉంటాయి కదా.

ఉత్సాహం ఉరకలేస్తూ, ఆనందం ఆకాశపుటంచులను తాకుతూ మన తెలుగువారంతా ఒకచోట చేరితే దీపావళి కాంతులు మోమున ప్రతిబింబిస్తూ ఆహ్లాదకర వాతావరణం చెంత చేరును కదా! నవంబర్ 2 వ తేదీన మన సిడ్నీ నగరంలో తెలుగు అసోసియేషన్ దీపావళి సంబరాలు చిన్నారుల ప్రదర్శనలతో, పేరడీ పాటల రాణి, పూబోణి అరుణ గారు, పాటలను స్వరపరిచే రాజా వీరితో కళాప్రాంగణం సిద్ధమవుతోంది. తెలుగువారు ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని భావిస్తున్నాము. మనిషన్నాక కుటుంబం, ఉద్యోగ బాధ్యతలతో పాటు కాసింత కళాపోషణ కూడా అవసరమే కదా. కళ దైవదత్తం. ఎంతో సాధన చేస్తూ, వారి కృషి తో కళాకారులు ప్రదర్శన ఇస్తున్నపుడు, ఆ కళను ఆస్వాదిస్తూ, కరతాళ ధ్వనులతో, చప్పట్లతో ప్రోత్సాహించటం ప్రేక్షకుల కర్తవ్యం. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ నిగూఢంగా దాగి ఉంటుంది. పూవు పుట్టగానే పరిమళిస్తుంది అన్న రీతిన కొంతమందిలో పసిప్రాయంలో కొన్ని కళలు సహజసిద్ధంగా ప్రాప్తిస్తాయి లేదా వంశపారంపర్యంగా తలిదండ్రుల ద్వారా సంక్రమిస్తాయి. ప్రతివారు వృత్తితో పాటు ఒక వ్యాపకం అభిరుచిని బట్టి ఏర్పరుచుకుంటే, అది జీవితాంతం తోడుగా ఉంటుంది. ఎవరికి వారు తనకంటూ ఒక ప్రత్యేక లోకాన్ని సృష్టించుకోగలుగుతారు. కళ పాట, ఆట, నృత్యం ఏదైనాగాని మనిషిని నిత్య నూతనంగా, చలాకీగా ఉంచుతుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఆకర్షణీయమైన కథలు, శీర్షికలతో వాహిని మాసపత్రిక ను మీకు అందిస్తున్నాము. చదవటం, చదివించటం ఇక మీ వంతు.

ప్రస్తుతానికి ఆనందంగా, ఉల్లాసంగా ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకుంటూ.......

మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి

0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమర్రి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమర్రి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members, Sponsors and Supporters,

ముందుగా, సిడ్నీ తెలుగు అసోసియేషన్ కార్యవర్గం తరుఫున మీకు, మీ కుటుంబసభ్యులకు మా హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మీ అందరూ, ఆదివారం నాడు వచ్చిన పండుగ రోజుని ఘనంగా చేసుకున్నారని ఆశిస్తున్నాను.

Sydney Telugu Association Executive Committee (EC) cordially invites you to join the community and celebrate Deepavali Vedukalu on 2nd Nov’19. We are working hard and making all arrangements. Overseas artists Smt Aruna Subbarao garu and Sri ML Raaja garu are coming fully prepared to entertain us and make the event grand success with your participation.

You can purchase tickets online and enter into a Lucky draw to Win Prizes at the Event.
https://www.eventbrite.com.au/e/deepavali-vedukalu-2019-tickets-75443773357

Please note the Event details:

Date: Saturday, 02 November 2019 from 4 PM - 10 PM
Venue: Durga Devi Temple Auditorium
Address: 21 Rose Crescent, Regents Park, NSW

Cultural programs from Local Talent include: Dances, Skits by Telugu Badi children, Kuchipudi dances by students of Mayura Academy, Youth on Musical Instruments, Folk Songs on Veena, Dances and light music. All of them are preparing to showcase their talent and looking forward to your encouragement and blessings.

Appreciate if you can arrive at the venue and take your seat by 4pm so that we can start the program on-time. Starters and Dinner are included in the ticket price.

Please come and take part in the event with family and friends.

You can reach any of the Executive Committee members for further details.

Upcoming Events:

- **4pm-10pm, 2nd November 2019 – Deepavali Celebrations**
- **4pm – 9pm, 7th December 2019 – Retirement Planning and Health**

**(Please note the change of date)**

Best Regards,

Vani Saradhi Motamarri
Secretary
Sydney Telugu Association

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**


మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీమద్భగవద్గీత

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



## సప్తశ్లోకీ గీతా

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్,
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిమ్ || 1 ||

స్థానే హృషీకేశ! తవ ప్రకీర్త్యా, జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ,
రక్షాంసి భీతాని దిశో ద్రవంతి, సర్వే సమస్యంతి చ సిద్ధసంఘాః || 2 ||

సర్వతః పాణిపాదం తత్ సర్వతోఽక్షి శిరోముఖమ్,
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి || 3 ||

కవిం పురాణమనుశాసితారమ్ అణోరణీయాంసమనుస్మరేద్యః,
సర్వస్య ధాతారమచింత్యరూపమ్, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ || 4 ||

ఊర్ధ్వమూలమధశ్శాఖమ్ అశ్వత్థం ప్రాహురవ్యయమ్,
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ || 5 ||

సర్వస్య చాహం హృది సన్నివిష్టో, మత్తః స్మృతిర్ జ్ఞాన మపోహనం చ,
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో, వేదాంతకృద్వేదవిదేవ చాహమ్ || 6 ||

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు,
మామేవైష్యసి యుక్త్వైవమ్ ఆత్మానం మత్పరాయణః || 7 ||

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు, బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే సప్తశ్లోకీ గీతా.

రోజూ ఈ సప్తశ్లోకీ గీతా ను పారాయణ చెయ్యండి. భగవద్గీతా పారాయణ చేసిన ఫలితాన్ని పొందండి.

అధ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)
2.

సంజయ ఉవాచ
దృష్ట్వా తు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా |
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్ || 2 ||

తదా = అప్పుడు

రాజా = రాజైన

దుర్యోధనః = దుర్యోధనుడు

వ్యూఢమ్ = మోహరించియున్న

పాండవానీకమ్ = పాండవసేనను

దృష్ట్వా = చూచి

తు = మరియు

ఆచార్యమ్ ఉపసంగమ్య = ద్రోణాచార్యుని సమీపించి

వచనమ్ = (ఈ) మాట

అబ్రవీత్ = పలికెను.

సంజయుడు పలికెను - ఆ సమయమున రాజైన దుర్యోధనుడు వ్యూహరచనతో యుద్ధమునకు మోహరించి యున్న పాండవుల సైన్యమును చూచి, ద్రోణాచార్యుని సమీపించి ఈ విధముగా పలికినాడు. (2)

పాండవుల సేనాధిపతి ఐన దృష్టద్యుమ్నుడు వజ్రవ్యూహం పన్ని తన సేనలను నిలబెట్టాడు. అది చూసి దుర్యోధనుడు కొద్దిగా భీతి చెందాడు. ఆ విషయం వెంటనే తన గురువుకు తెలియజేయాలని ద్రోణాచార్యుల వద్దకు వెళ్ళాడు. (సేనాధిపతి ఒక వ్యూహం పన్ని తన సైన్యాన్ని నిలబెడితే, అవతలి వారు ఆ వ్యూహాన్ని ఛేదించడం తెలిసిన వారైతే తప్ప సైన్యంలోనికి ప్రవేశించి యుద్ధం చెయ్యలేరు. అందుకే తరువాత కౌరవులు పద్మవ్యూహం పన్నితే, అది ఛేదించడం తెలిసిన వాడు కనుక బాలుడైన అభిమన్యుడిని నియోగించారు.)

3.

పశ్యైతాం పాండుపుత్రాణామ్ ఆచార్య మహతీం చమూమ్ |
వ్యూఢాం ద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా || 3 ||

ఆచార్య = ఓ గురువరా!
తవ = నీ యొక్క
ధీమతా = బుద్ధిమంతుడును
శిష్యేణ = శిష్యుడును అగు
ద్రుపదపుత్రేణ = ద్రుపదపుత్రుని చే (ధృష్టద్యుమ్నుని చే)
వ్యూఢామ్ = వ్యూహాకృతిలో నిలుపబడిన
పాండుపుత్రాణామ్ = పాండవుల యొక్క
ఏతామ్ = ఈ
మహతీమ్ = గొప్పదైన
చమూమ్ = సైన్యమును
పశ్య = చూడుడు.

ఓ ఆచార్యా! బుద్ధిమంతుడు, మీ శిష్యుడు, ద్రుపదపుత్రుడు అయిన ధృష్టద్యుమ్నుడు పన్నిన వ్యూహములో నిలపబడిన పాండవుల సైన్యమును చూడుడు.

ద్రుపదపుత్రేణ అని దుర్యోధనుడు కావాలని పలికాడు. ఓ ఆచార్యా! మీకు గర్భశత్రువైన ఆ ద్రుపదుని కుమారుని మీరు శిష్యునిగా స్వీకరించారు. అట్టివాడే ఇప్పుడు గురువైన మీకు ఎదురు నిలబడి యుద్ధం చెయ్యడానికి సంసిద్ధుడైనాడు. ఇలా చెప్పి ద్రోణాచార్యునిలో క్రోధాన్ని రగిలించాలని దుర్యోధనుని ప్రయత్నం. అతడిని ధీమతా అని వర్ణించడంలో ఉద్దేశ్యం, ఆచార్యా! అతడు తెలివితక్కువ వాడు కాదు సుమా! అందువలన అతడిని తేలికగా తీసుకొని ఉపేక్షించకూడదు అని కూడా వేడుకుంటున్నాడు.

దుర్యోధనుడు కుటిలరాజకీయాలలో మేటి. అందుకే కర్ణుడి శౌర్యప్రతాపాలను చూచి, భవిష్యత్తులో జరగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో కర్ణుడు తనకు బాగా ఉపయోగ పడతాడని అర్థం చేసుకొని, అతడు సూతపుత్రుడిగా అవమానింప బడినప్పుడు వెంటనే అతడిని అంగరాజ్యాధిపతిగా చేసి, అతడిని తనకు జీవితాంతం కృతజ్ఞుడిగా వుండేలా చేసుకున్నాడు. ఒకసారి తన భార్య అయిన భానుమతి, కర్ణునితో చదరంగం ఆటలో నిమగ్నమై వున్నప్పుడు దుర్యోధనుడు ఆ మందిరంలోనికి అకస్మాత్తుగా ప్రవేశించాడు. భర్తను చూసి భానుమతి ఆట మాని దిగ్గున లేచింది. అది గమనించని కర్ణుడు, భానుమతి ఓడిపోతున్నందు వలన లేచి వెళ్ళిపోతోందని భావించి, చదరంగం మత్తులో 'త్రోసిరాజు కావాలో, ఉయ్యాల త్రోసిరాజు కావాలో (చదరంగంలో

ఎత్తులు) కోరుకొమ్మంటూ, చటుక్కున ఆవిడ కొంగు పట్టుకు లాగాడు. అప్పుడు ఆవిడ నడుముకున్న వడ్డాణం తెగిపోయి, అందులో వున్న మువ్వలు నేలమీద చిందరవందరగా పడిపోయాయి. ఎవరికైనా ఆ సమయంలో క్రోధం రావడం సహజం. కాని కర్ణుడి అవసరం తనకు వున్నందువలన దుర్యోధనుడు విశాలహృదయాన్ని ప్రదర్శించి, కింద పడ్డ మువ్వలు ఏరుతూ, ఆట ఆపడమెందుకు, కొనసాగించమని అన్నాడు. కర్ణుడు అతడి విశాలహృదయానికి అబ్బురపడి మనసులో తన ధన మాన ప్రాణాలు శాశ్వతంగా అతడికి అర్పించేసుకున్నాడు.

ఇక్కడ కర్ణుని గురించి కూడా మనం చర్చించుకోవాలి. ఉత్తమ గుణసంపన్నుడు, మహా దానశీలి అయిన కర్ణుడు కేవలం దుర్జన సాంగత్యం వలన తన ప్రాణాలు పోగొట్టుకున్నాడు. సజ్జన సాంగత్యం అనేక శుభాలను కలిగిస్తుంది. అలాగే దుర్జనులతో సహవాసం అనేక ప్రమాదాలను తెచ్చిపెడుతుంది.

కర్ణుడికి దుర్యోధనునితో వున్న మైత్రి కృతజ్ఞత వలన ఏర్పడినది. దుర్యోధనుడికి కర్ణుడితో వున్న మైత్రి అవసరాన్ని బట్టి ఏర్పడినది.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖







❖❖❖❖❖


తెలుగు అసోసియేషన్ సిడ్నీ
SYDNEY TELUGU ASSOCIATION INC., PRESENTS
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
Dr. ARUNA SUBBARAO
JANAPADA AND PARADI QUEEN
ML RAAJA
MUSIC DIRECTOR AND SINGER
దీపావళి వేడుకలు
2019కు ఆహ్వానం
2ND NOV 2019 SATURDAY, 4.00PM - 10.00PM
Durga Devi Devasthanam Auditorium, 21 Rose Crescent, Regents Park, NSW 2143
TICKET FARES (Includes dinner)
VIP $50
ADULT $20
CHILD $10
LIFE MEMBER $15
Celebrate this event with...
YOUR FAMILY & FRIENDS
Designed by Sunil, DSLRcrew - 0403226300
CENTRAL EQUITY
Apex Dental Centre
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi,
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirchi Masala
blu ginger
ARA VAULTS
Family Care GP
SIRI SAMPADA
SoftLabs
Rainbow Dental Practice
Dr. Shalini Sunkara
INDAUS IMMIGRATION
Swagath
RAY
For sponsorships, stalls at the venue , contact EC members
For Further Details & Tickets Contact: Madhu Byreddy 0425209397 | Vani Motamarri 0418184111
Murthy Voleti 0402137475 || Mohan Kumar Parasu 0419219526- || Hari Kolluri 04255291032| Raj Gunnam 0431712501
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: president@sydneytelugu.org

# సర్వం సాయి మయము

శ్రీ మధు బైరెడ్డి, సిడ్నీ



జగము సాయి మయము, ఈ యుగము సాయి మయము. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా సాక్షాత్తు అవతార పురుషుడు అని ఈ ప్రపంచంలో కోట్లాది మంది నమ్మకం. సత్య సాయిబాబా జన్మనామము సత్యనారాయణ రాజు. 1926 నవంబరు 26వ తేదీన పుట్టపర్తిలో జన్మించారు. బాబాను గురువు అని, వేదాంతి అని, భగవంతుని అవతారం అని పలువురు విశ్వసిస్తారు. బాబా గారి మహిమల పట్ల చాలా మందికి అపారమైన నమ్మకం ఉంది.

ఒక కథనం ప్రకారం, పూర్వం భరద్వాజుడు అనే మహర్షికి, శివపార్వతులు ప్రత్యక్షమై, భవిష్యత్తులో మేమిద్దరం నీగోత్రంలో మూడు సార్లు మానవ రూపంలో అవతరిస్తామని చెప్పారట. దాని ప్రకారం, మొదట శివాంశతో షిర్డీ సాయి గాను, తరువాత శివ-శక్తి అంశలతో సత్యసాయి గాను, అటు పిమ్మట శక్తి అంశలో ప్రేమసాయి గాను అవతరిస్తామని తెలిపారు. 1838-1918 మధ్య కాలంలో షిర్డీసాయి అవతారం ఉన్నట్లు మనకు అనేక పుస్తకాల ద్వారా తెలుస్తోంది. నేడు షిర్డీ సాయిబాబా భక్తులు ప్రపంచమంతా ఉన్నారు. ప్రతి ఊరిలోను షిర్డీబాబా ఆలయాలు కనిపిస్తాయి. ఇక్కడ సిడ్నీలో కూడా మూడున్నాయి.

ఇకపోతే సత్యసాయి కేంద్రాలు కూడా ప్రపంచమంతా విస్తరించాయి. మన సిడ్నీలోనే 30 కి పైగా సత్యసాయి కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఆస్ట్రేలియాలో 90కి పైగా ఉన్నాయి. సత్యసాయి సంస్థ వారి సమాచారం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాలలో 1200 వరకు సత్యసాయి కేంద్రాలున్నాయి.

ఈ కేంద్రాలలో వారానికోసారి భజనలు, Study Circles మరియు బాలవికాస్ పేరుతో పిల్లలకు మానవతా విలువలతో కూడుకున్న విద్యతో బాటు, మన పురాణాలు, వేదాలు, శ్లోకాలు, భజనలు మొదలైనవి నేర్పిస్తారు. బాలవికాస్ వెళ్లే పిల్లలు పెరిగే కొద్ది, మంచి నడవడికతో యువతగా మారి భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా రూపొంది సమాజసేవలో పాలుపంచుకుంటున్నారు. ఇకపోతే New South Wales

లోని Murwillumbah suburb లో Sathya Sai Primary School మరియు Sathya Sai College పేరుతో mainstream schools నడుస్తున్నాయి. వీటి గురించిన వివరాలు మీకు వెబ్ సైటులో లభిస్తాయి.

ఇక్కడి భక్తులు చాలామంది రెండేళ్లకోసారి National Conference పేరుతో 3 రోజులపాటు Workshops నిర్వహించి సామాజిక కార్యక్రమాలపై చర్చిస్తారు. ఎంతోమంది మేధావులు, వక్తలు ఈ సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఇవి ఒక్కోసారి ఒక్కో పట్టణంలో నిర్వహిస్తారు. ఇందులో పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొంటారు.

సత్యసాయిబాబా తన జన్మ స్థలమైన పుట్టపర్తి లోనే ఎక్కువగా ఉండేవారు. ఒకప్పటి ఈ చిన్న గ్రామం ప్రస్తుతం బాగా పెరిగిపోయింది. ఇక్కడ ఒక విశ్వవిద్యాలయం, చైతన్యజ్యోతి అనే ఒక పెద్ద ప్రదర్శనశాల, ఒక ఆధ్యాత్మిక మ్యూజియమ్, ఒక రైల్వే స్టేషను, ఒక కొండ అంచు క్రీడాంగణం, విమానాశ్రయం, ఇండోర్ క్రీడాంగణం వంటి పెక్కు సదుపాయాలు ఆవిర్భవించాయి.

వేసవికాలం కొన్నిరోజులు బెంగళూరు లోని "బృందావనం" ఆశ్రమంలో గడిపేవారు. అప్పుడప్పుడు కొడైకెనాల్ లోని "సాయి శృతి ఆశ్రమం"కి వెళ్లేవారు.

సత్యసాయిబాబా భారత దేశంలో మూడు ముఖ్య మందిరాలను స్థాపించారు - అవి ముంబై లోని "సత్యం", హైదరాబాదు లోని "శివం", చెన్నై లోని "సుందరం. బాబా ఆశ్రమాలలో దినచర్య ఉదయం ఓంకార స్మరణ, సుప్రభాతాలతో మొదలవుతుంది. తరువాత వేద పారాయణ, సంకీర్తన, భజనలు జరుగుతాయి.

ఒక్కసారి పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని దర్శించిన వారికి ఎన్నో మధురానుభూతులు, దివ్యానుభూతులు కలుగుతాయి అనడంలో అతిశయోక్తి లేదు. అక్కడి ప్రశాంతమైన వాతావరణాన్ని చూచిన వారికి, తప్పకుండా మళ్లీ వెళ్లాలనిపిస్తుంది. సాయి కుల్వంత్ హాల్ లో, అందంగా అలంకరించిన బాబా సమాధిని చూడగానే, మన మదిలోని సంశయాలన్నింటికీ సమాధానం దొరికినట్లనిపిస్తుంది. అక్కడి విద్యార్థులు వల్లించే వేదాలు, గానం చేసే భజనలు మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తాయి.

Love All, Serve All, Help Ever, Hurt Never అని పదే పదే తమ ప్రభోదనల్లో చెప్పేవారు బాబా. అన్ని మతాలూ వికసించాలి. భగవంతుని వైభవం అన్ని భాషలలోనూ గానం చేయబడాలి. అదే ఆదర్శవంతమైనది. వివిధ మతాల మధ్య భేదాలను గౌరవించండి. కాని ఐక్యత అనే జ్యోతిని ఆరిపోనీయవద్దు అని అంటుండేవారు. సర్వమత సమ్మేళనానికి ప్రతీక పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం. ఇక్కడ అన్ని మతాల వారి పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

భక్తులు ఆర్తిగా పిలుచుకునే భగవాన్ శ్రీ సత్యసాయిబాబా. సత్య, ధర్మ, ప్రేమ, శాంతి, అహింస భావనలే మానవ జాతికి ముక్తి మార్గమని ఉద్బోదించి, తాను స్వయంగా ఆచరించి మానవ జన్మ సార్ధకం చేస్తున్న అపర భగవానుడు శ్రీ సత్యసాయిబాబా. ఆయన భోధనలు మానవాళికి మార్గదర్శనాలు. ఆయన తత్వం ప్రేమ తత్వం. ఆయన మార్గం దైవ మార్గం. క్లుప్తంగా బాబా గారి జీవితమే ఒక గొప్ప సందేశంగా మనం చెప్పుకోవచ్చు. మన కోసం మన మధ్యే నడయాడిన దైవ స్వరూపం. ప్రపంచమంతా ఒక్కటయ్యే మధుర క్షణం మనందరి కోసం వేచి ఉందని, మనుషులంతా దానికోసం కలిసి కట్టుగా పాటుపడాలనీ ఆయన ఉపదేశించారు.

బాబా గారి ముఖ్యమైన సందేశాలు:

- సేవ, దాన ధర్మాలు
- సకల ప్రాణులపట్ల ప్రేమ
- నిరంతర సాధన
- భగవంతుడే సత్యం. మిగిలినది మాయ
- శాకాహారం
- మద్యం, ధూమపానం, మాదక ద్రవ్యాలనుండి దూరంగా ఉండడం
- ధ్యానం - భగవన్నామ, రూప స్మరణం, భక్తి, జపం, సాధన
- అన్ని మతాలు భగవంతుని కడకు చేరస్తాయన్న విశ్వాసం
- తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల భక్తి

బాబా గారు 24 April 2011 తేదీన భౌతిక కాయాన్ని త్యజించారు. ఇవాళ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన సందేశాలు అందరికీ ఆదర్శామౌతాయని భావిస్తూ, బాబా గారి దివ్యాశీస్సులు మనందరి మీద ఉండాలని కోరుకుంటూ "సమస్త లోక సుఖినోభవంతు".

**ఓం సాయిరాం**

❖❖❖❖❖




❖❖❖❖❖

# పాడుతా, తీయగా

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

' నీ.....దయ రాదా.......రామ నీ............దయ రా........దా.............రామ నీ......ద...........యా.........రా........ఆ...........ఆ.....దా...........ఆ................రామ నీ దయ రాదా,,,,,,,,ఆ,,,,,,,,,,ఆ,,,,,,,,,,,,,,,రామా...........ఆ.............ఆ................ఆ...................

కాదనె వారెవరూ............ఊ..........ఊ..........ఊ.............ఊ.........కా.........దనె వారెవరూ...........ఊ............కల్యాణ రామా.............ఆ......నీ...........దయ రాదా............రామా..............ఆ........ఆ................ఆ...............'

' లక్ష్మీభవానీ! చాలా ఎక్సలెంట్ గా పాడావు. మరి జడ్జెస్ ఏమంటారో చూద్దామా?'

'కోటిగారు?"

' అమ్మా, లక్ష్మీభవానీ! చాలా చాలా చాలా బాగా పాడావు. సూపర్! ఆ రాముడి దయ నీకు బాగా వుందమ్మా. పూర్వజన్మ సుకృతం! మీ తలిదండ్రుల పుణ్యం! చాలా కష్టమైన పాట ఎన్నుకున్నావు. సుశీలమ్మగారిలాగే ప్రతిమాట సుస్పష్టంగా పలికావు. సంగతులు కూడా బాగా వేసావు. రెడీగా వుండు. నెక్స్ట నేను చేసే సినిమాలో నీకు ఛాన్స్ ఉంటుంది.. ఇలాగే ఇంకా ప్రాక్టీస్ చెయ్యి.'

' థాంక్యూ సర్!'

'భువనచంద్ర గారు?'

'నిజంగా చాలా బాగా పాడావు తల్లీ! ఎక్సలెంట్!'

'థాంక్యూ సర్!'

'కౌసల్యగారు?'

' ఏమని చెప్పగలను భవానీ? చాలా ముద్దుగా బొద్దుగా అందంగా వున్నావు. నీ డ్రస్సు అదిరిపోయింది. పాట అదిరిపోయింది. సూపర్! నీకు ఏడేళ్ళు అనుకుంటా కదా? ఇంత చిన్నవయసులోనే చాలా అనుభవం వున్న పెద్ద సింగర్ లా పాడావు భవానీ! నీదగ్గర నేనింకా నేర్చుకోవాల్సింది చాలా వుందనే భావన కలిగింది. ఇంతవరకు ఈ పాటని ఎవరూ పాడలేదు. చాలా కష్టమైన పాట ఎక్సలెంట్ గా పాడావు.'

'థాంక్స్ మేమ్ !'

అలా భవానీ అతి చిన్నవయసులోనే మంచి సింగర్ గా ఎదిగింది. పాడుతా తీయగా, ఒక్కరే, పాడాలని వుంది, లిటిల్ ఛాంప్, గీతాంజలి, సూపర్ సింగర్, సునాదవినోదిని..........ఇలా టి.వి.ఛానెల్స్ లో వచ్చే అన్ని పాటల కార్యక్రమాలలోను

పాల్గొని, ఎలిమినేషన్ రౌండ్సులో చిక్కుకుని, కన్నీళ్ళు కార్చే దుర్భర విపత్తునించి దాటుకుని, నంబర్ వం స్థాయిలో నిలబడింది. పెద్ద పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ల చేత, పెద్ద పెద్ద సింగర్స్ చేత ఎన్నో ప్రశంసలు, అవార్డులు, రివార్డులు అందుకుంది.

ఆమె లేందే కచేరి లేదు. ఆమె పాట లేని సినిమా లేదు. మిగతా భాషా చిత్రాలలో కూడా ఆమె పాటనే కోరుకుంటున్నారు. ఆ చిట్టి భవానీకి బాలుగారితో, సునీతగారితో కూడా పాడే అవకాశం కలిగింది. ఆమె ఆనందానికి అవధులు లేవు. ఇంకా ఇతరదేశాలలో పెద్దపెద్ద వాళ్ళందరూ ఆమెతో కచేరీలు చేసారు. ఆమె కచేరీలు సాగుతున్నాయి. అందరిచేతా ఎన్నో అవార్డులు, బిరుదులు, సత్కారాలు, సన్మానాలు, మహాగాయనీమణులు సుశీలమ్మ, జానకమ్మ, ఆర్.బాలసరస్వతి గార్ల సమక్షంలో కూడా పాడి వారి ప్రశంసలు అందుకునే భాగ్యం కలిగింది. పాటల కార్యక్రమాలలో ఆమెనే జడ్జిగా పిలిచే స్థాయికి ఎదిగింది.

ఒకసారి గానగంధర్వులు, పద్మశ్రీ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారి పక్కనే జడ్జిగా కూచునే మహదవకాశం కలిగింది. సాక్షాత్తు బాలుగారే తనని జడ్జిగా పిలిచారంటే మాటలలో చెప్పలేని ఆనందంతో ఉక్కిరి బిక్కిరై పోతూ, ఒక పక్క ఆ పెద్దాయన దగ్గర కూచున్న భయం, బెరుకు, కంగారు, ఆనందం - అన్నీ కలగలిపిన తన్మయత్వంలో వుండగా, ఎవరో పధ్నాలుగేళ్ళ అమ్మాయి పాడుతోంది.

అది తనకిష్టమైన పాట!

అనురాగము విరిసేనా...........ఓ రేరాజా.......ఆ........
అనుతాపము తీరేనా.........
వినువీధినేలే రాజువే.......
నిరుపేద చెలిపై మనసౌనా.......'

జడ్జి స్థానంలో వున్న భవానీ తన్మయత్వంతో ఆ పాట వింటూ.........

ఢామ్మని కుర్చీలోంచి కింద పడింది! తల బొప్పి కట్టింది!

వెంటనే చేయి అందించి, ' లే భవానీ!' అన్నారు.

భవానీ కుర్చీలోంచి పడిపోయినందుకు బాధ పడి, ' సారీ అంకుల్! కుర్చీ నట్టు లూజైనట్టుంది.........' అంటోంది.

' నువ్వు కుర్చీలోంచి పడలేదు భవానీ! ఆ సునాదవినోదిని కార్యక్రమం చూస్తూ, చూస్తూ, నిద్రలోకి జారుకుని మంచం మీంచి జారి పడ్డావు!'

' లేదండీ, నన్ను బాలుగారు జడ్జిగా ఆహ్వానించారు. ఆయన పక్కనే జడ్జిగా కూచున్నాను.'

' లేదు భవానీ! అక్కడ చూడు. బాలుగారి పక్కన సుశీలమ్మగారు కూచున్నారు జడ్జిగా. ఆ కార్యక్రమం చూస్తూ, నిన్ను నువ్వు జడ్జిగా ఊహించుకుని, నిద్రలోకి జారుకున్నావు. అందుకే ఇల్లా పడ్డావు. జడ్జిగా కాదు కదా, నువ్వు ఆ పాటల కార్యక్రమాలలో గాయనిగా కూడా పాల్గొనే అవకాశం ఏమాత్రం లేదు భవానీ! ఆ మధ్య మధ్యవయస్కులకి పాడే అవకాశం ఇచ్చారు గానీ, నీకు మాత్రం ఆ అవకాశం కూడా లేదు. ఎందుకంటే నీ వయసు ఇప్పుడు స్వీట్ సిక్స్టీ!!

నువ్వు బాగా పాడతావు. అందులో ఏమాత్రం సందేహం లేదు. పక్కింట్లో మంగతాయారు, ఎదురింట్లో వెంకటలక్ష్మి, మనింటికి వచ్చే రాజేశ్వరి - వాళ్ళకన్నా చాలా బాగా పాడతావు. వాళ్ళ దగ్గరే పాడు. నీకెంత పాడాలని వున్నా, ఊహల్లో తేలిపోకు. పడిపోతావు! ఈ వయసులో పడిపోతే చేసే దిక్కు లేదు. నాకు నువ్వు, నీకు నేను! వచ్చే జన్మలోనన్నా పాటల కార్యక్రమాలలో పాడి, నీ కల నిజం చేసుకుందూ గాని. అప్పుడు ఈ పిల్లలే నీకు జడ్జీలుగా వస్తారు.'

' చందన చర్చిత నీళకళేబర పీతవసన వనమాలీ!'

అని ఇంకో అమ్మాయి పాడుతోంది. ఆ పాటంటే తనకి చాలా ఇష్టం. ఆ పాడే అమ్మాయికన్న తను ఆ పాట చాలా బాగా పాడుతుంది.

లక్ష్మీభవానీ మనసు మూగగా రోదించింది. తన చిన్నతనంలో ఇన్ని అవకాశాలు లేవు. లేకుంటే తను కూడా గొప్ప సింగరై మంచి పేరు తెచ్చుకునేది. ఇప్పుడు అవకాశాలే అవకాశాలు! కాని తనకి వయసు ఐపోయింది!

మర్నాడు కృష్ణాష్టమి పూజకి రమ్మని పిలుస్తే తాయారమ్మ ఇంటికి వెళ్ళింది. కృష్ణుడికి హారతిస్తూ, భవానీని పాట పాడమంటే ' చందన చర్చిత' అంటూ పాడింది. రాత్రి టి.వి.లో వచ్చిన పాట కన్న చాలా బాగా పాడావన్నారు అందరు.

తాయారమ్మ అంది, ' టి.వి.ఛానెళ్ళలో ఎన్నో పాటల ప్రోగ్రాములు వస్తున్నాయి. వాళ్ళ కన్నా నువ్వు బాగా పాడుతున్నావు. నువ్వూ ఆ ప్రోగ్రాములకి వెళ్ళి పాడచ్చుగా?'

ఇంటికి వచ్చి టి.వి.ఆం చేయగా కనపడింది. పాడుతా తీయగా పన్నెండు ఏళ్ళనించి, ముప్ఫై ఏళ్ళవరకు వయసున్న కొత్త గొంతుకలకు స్వాగతం పలుకుతోంది.

భవాని బాగా రాత్రి, పగలు పట్టుదలగా కూచుని బాగా ప్రాక్టీసు చేసింది. అందుకే పాడుతా తీయగాలో సెలక్టయింది. ఆమె పాట విని అందరు అద్భుతంగా పాడావని పొగిడేవారే1 అన్ని రౌండ్లూ పూర్తి చేసుకుని ఫైనల్సుకి చేరుకుంది.

' జయ జయ జయ శారదా
జయ కళావిశారదా
నవవీణాధారిణిపై
అవతరించినావుగా........'

అద్భుతంగా పాడి అందరి మనసుల్నీ దోచుకుంది. ఆమె పాటకి కరతాళ ధ్వనులతో హాలంతా మారుమోగిపోయింది.

జడ్జిగా వచ్చిన ' సుశీలమ్మా చేతులమీదుగా లక్షరూపాయల పారితోషికం అందుకుంది భవాని. భవాని సుశీలమ్మకి పాదాభివందనం చేసింది.

ఆడియెన్స్ లో కూచుని చూస్తున్న అమ్మమ్మకి ఆనందంతో కళ్ళు చెమర్చాయి. తను పడ్డ కష్టం ఫలించింది. తన

కోరిక నెరవేరింది.  తన మనవరాలు చేత తను ఎంతో బాగా పాడే పాటలన్నీ రాత్రి, పగలు బాగా సాధన చేయించింది.  అందుకే తన మనవరాలు భవాని మొదటి స్థానంలో నిలిచింది.  తన పేరు నిలబెట్టింది.



' ఇదిగో అమ్మమ్మా1  ఈ లక్ష రూపాయల ప్రైజు నీది.  ఈ గెలుపు నీది.  ఈ కష్టమంతా నీది.  నాకు ప్రైజు రాదు, నేను పాడుతా తీయగా కి వెళ్ళను అని ఎంత చెప్పినా, నాకు ధైర్యం చెప్పి, కృషితోనాస్తి దుర్భిక్షం అంటూ పట్టు పట్టి ఎన్నో పాటలు నేర్పావు.  నన్నింత దాన్ని చేసావు.  నీ ఋణం తీర్చుకోలేను అమ్మమ్మా!' అంటూ అమ్మమ్మ పాదాలకి నమస్కరించింది పన్నెండేళ్ళ భవాని.

భవానమ్మ తృప్తిగా మనవరాల్ని అక్కున జేర్చుకుని ఆశీర్వదించింది.

తను ఎక్కవలసిన రైలు జీవితకాలం లేటుగా వచ్చినా, ఆ బాధని మర్చిపోయి, లేటు వయసులో లేటెస్టుగా తన మనవరాలు భవాని గొప్ప గాయకురాలైనందుకు ఎంతో సంతోషించింది.

❖❖❖❖❖




❖❖❖❖❖

# వాహిని పాఠకుల స్పందన

ఎడిటర్, శ్రీమతి విజయ మాధవి గొల్లపూడి గారి సంపాదీయకం లో అన్ని విషయాలను చక్కగా విశ్లేషించారు. ఆత్మ విశ్వాసాన్ని పెంపొదింపచేసే భగవద్గీతను నేటి తరానికి అందించే ప్రయత్నం చేస్తున్న శ్రీ పెయ్యేటి రంగారావు గారు అభినందనీయులు.

"విజయ గారు! మీరు చెప్పింది నిజం. మనిషి అధైర్యపడినప్పుడు భగవద్గీత మనిషిని కర్తవ్యోనుముఖుడిని చేస్తుంది. మన తల్లి భాష తెలుగును ప్రోత్సహిస్తున్న అస్ట్రేలియా ప్రభుత్వానికి మనమంతా రుణపడి ఉన్నాము. తెలుగు భాషను నిలుపుతున్న మీ కృషికి అభినందనలు.

పెయ్యేటి రంగారావు గారి "దేవుళ్ళకూ తప్పలేదు", లో ప్రతి ఇంట్లో పాత రోజుల్లో పెద్దవాళ్ళ మడి ఆచారాలు ఇతరత్ర ఎలా ఉండేవో, పూజలు ఎలా చేసేవారో, అందులో ఉన్న సాధక బాదకాలు చక్కగా వివరించారు. పసుపుతో ఉపయోగాలు బాగున్నాయి. మాకు తెలియనివి ఎన్నో తెలుసుకున్నాము. విజయగారి "పేరులో తికమకలు" బాగుంది.

శ్రీమతి షామీర్ జానకి దేవి, హైదరాబాద్

October issue came up very nice. I like the front page with "Astha Lakshmi" pictures. I really appreciate your hard work and passion in publishing Vahini every month.
పేరులో తికమకలు చాలా బాగుంది. నెలనెలా పెయ్యేటి దంపతులు అందించే రచనలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.

శ్రీ మధు బైరెడ్డి, సిడ్నీ

❖❖❖❖❖



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au

# తెలుగింటి కోయిలమ్మ



పాడనా తెలుగుపాట అన్నపుడు ఆ గళంలో ఎంత పరవశం, మదిలో వీణలు మ్రోగే అన్నపుడు వీణానాదానికి సరిసమానంగా పాడగలిగే ఆ సుస్వరం, మందారమకరంద మాధుర్యమున అని పోతన భాగవత పద్యాలు ఆలపించిన సుమధుర గాత్రం మన తెలుగువారందరికీ ఆరాధ్యమైన సుమధుర గాయని శ్రీమతి పులపాక సుశీల 84వ పుట్టినరోజు నవంబర్ 13 వ తేదీ. ఈ సందర్భంగా వారిగురించి కొన్ని విశేషాలు.

పి.సుశీల (పులపాక సుశీల) ప్రముఖ గాయకురాలు.

ఐదు జాతీయ పురస్కారాలు, పలు ప్రాంతీయ పురస్కారాలు అందుకొన్న సుశీల, తన గాత్రమాధుర్యంతో 50 సంవత్సరాల సినీజీవితములో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఒరియా, సంస్కృతం, తుళు, బడగ మరియు సింహళ భాషలలో 50 వేలకు పైగా గీతాలు పాడింది. భాష ఏదయినా అద్భుత కంఠస్వరానికి స్పష్టమైన ఉచ్చారణకి సుశీల పెట్టింది పేరు. తన అద్భుతమైన తన స్వరంతో ప్రేక్షకులను మైమరిపించేవారు.

సుశీల 1935లో విజయనగరంలో సంగీతాభిమానుల కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి పి.ముకుందరావు ప్రముఖ క్రిమినల్ లాయరు. తల్లి శేషావతారం. 1950లో సంగీత దర్శకుడు నాగేశ్వరరావు ఆలిండియా రేడియోలో నిర్వహించిన పోటీలో సుశీలను ఎన్నుకున్నారు. ఆమె ఏ.ఎమ్.రాజాతో కలిసి పెట్ర తాయ్ (తెలుగులో కన్నతల్లి) అనే సినిమాలో ఎదుకు అలత్తాయ్ అనే పాటను తన మొదటిసారిగా పాడింది.

ఇక అప్పటినుంచి గాయనిగా తన కెరీర్ ని మొదలుపెట్టిన ఆమె.. ఇప్పటివరకు తన గళంతో ప్రేక్షకులను మైమరిపించారు. నేటితరంలో ఎందరో యువగాయకులు వచ్చినప్పటికీ.. ఈమె మధురస్వరాన్ని ఎవ్వరూ అందుకోలేరు.

ఈమె ఐదు జాతీయ పురస్కారాలతోపాటు పలు ప్రాంతీయ పురస్కారాలు కూడా అందుకున్నారు. ఉత్తమ గానియగా అందుకున్న ఐదు జాతీయ పురస్కారాల వివరాలు... 1969 - ఉయిర్ మనిదన్, 1972 - సావలే సమాలి, 1978 -

సిరిసిరిమువ్వ, 1983 -మేఘ సందేశం మరియు 1984- ఎం.ఎల్.ఏ.ఏడుకొండలు. ఇక భారత ప్రభుత్వం 2008 జనవరి 25న భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారంతో గానకోకిలగా సుశీలను పురస్కరించింది.

- భారత జాతీయ పురస్కారాలలో ఉత్తమ గాయనిగా ఐదు సార్లు (1969 - ఉయిర్ మనిదన్, 1972 - సావలే సమాలి, 1978 - సిరిసిరి మువ్వ, 1983 -మేఘ సందేశం మరియు 1984- ఎం.ఎల్.ఏ.ఏడుకొండలు)
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే రఘుపతి వెంకయ్య పురస్కారం 2001 లో
- కర్ణాటక మహాజనతె - 'గాన సరస్వతీ' బిరుదు (2004)
- స్వరాలయ ఏసుదాస్ పురస్కారం 2005 లో
- 2008 జనవరి 25 న భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారంతో గాన కోకిల పి.సుశీలని సత్కరించింది.

నేటితరం గాయనీ గాయకులకు ఆమె పాట ఒక నిఘంటువు. ఉచ్చారణ పరంగా, భాష, స్వరం, లయ, పదాల స్పష్టత, ఇవన్నీ నేర్చుకోవడానికి సుశీల గారి పాట ఒక దిక్సూచి. ఆ మహాగాయని సంతోషంగా, ఆనందంగా మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ, సిడ్నీ తెలుగు వాహిని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతోంది.

మదిలో వీణలు మ్రోగించే పాట ఈ లింక్ ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=nVaxuHn0huo

❖❖❖❖❖



❖❖❖❖❖


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

# హారతి పళ్లెం

రెండు రోజుల ముసురు తరువాత ఊర్లో సూర్యుడుదయించాడు. తెల్లారి సూర్యుడ్ని చూడగానే జనం సంతోషించారు. సంతోషించనిదెవరన్నా వుంటే పూజారి మాధవయ్య ఒక్కడే. తెల్లారకుండా వుంటే! సూర్యుడుదయించకుండా వుంటే! ఆ ముసురు ప్రళయంగా మారి యీ వూరు వాడా, యీ జగత్తుని ముంచెత్తేస్తే... ఏ బాధా వుండదు. డబ్బు సంపాదించాలి, దినుసులు కొనాలి, వండాలి, కడుపు నింపుకోవాలి, మానం కప్పుకోవాలి, పెళ్లాడాలి, పిల్లల్ని కనాలి, వాళ్లకి చదువు సంధ్యలు చెప్పించాలి, పెళ్లిళ్లు చెయ్యాలి, కట్నాలు పొయ్యాలి, అల్లుళ్లని గౌరవించాలి, పురుళ్లు పోయాలి, బారసాలలు చెయ్యాలి, ఏదీ వదలకుండా సంప్రదాయం ప్రకారం ముద్దుముచ్చట్లు జరిపించాలి. వీటన్నింటికీ డబ్బుండాలి. ఆ డబ్బు లేకపోతే ఆ పాట్లు, యీ బాధలు ఏవీ లేకుండా తెల్లారకపోతే, యీ ముసురు తగ్గకపోతే, వరదలు వచ్చి యీ వూరు వాడ ముంచెత్తితే తనకే సమస్యలు మిగలవు. మంచం మీద ముసుగులోంచి బయట పడకుండా ఆ ముసుగులోనే ఊపిరి ఆగిపోతే ఎంత బాగుండుననిపించిందాయనకి.

"ఈ దిక్కుమాలిన సంసారం చెయ్యడం నా వల్ల కాదు మహాప్రభో! పొయ్యిలోకి కర్రలు లేవు. పొయ్యిమీదకి గింజలు లేవు. కర్రలు లేవు,

బొగ్గులయిపోయాయని మొన్ననగా చెప్పాను. తెల్లారేసరికి గొంతులో కాఫీలు దిగాలి. పంచదార నిండుకుంది. ఆ పాలదాని ధర్మమా అని మానకుండా ఏ నీళ్లో పోస్తూంది. ఈ పూటకి రెండు చెంచాలు కాఫీపొడి పిన్నిగారింటినించి తెచ్చాను. బెల్లం ముక్క మరో యింట్లో ముష్టి. దిక్కుమాలిన ముష్టిబతుకు అయిపోయింది. ఈ సంసారం ఎప్పటికి తెల్లారుతుందో, దిక్కుమాలిన తడి కర్రలు ఊదలేక ప్రాణం కొడిగడ్తూంది. వాగివాగి చస్తుంది, అదే పూరుకుంటుంది అని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటారు. అయ్యో! ఇల్లాలే... ఎంతని కష్టపడ్తుంది? ఎంతకని అప్పులు తెస్తుంది? ఈ సంసారం దానిదొక్కరిదేనా అన్న జ్ఞానం వున్న మనిషయితే అలా దిమ్మచెక్కలా కూర్చుంటారా? పెళ్లాం బిడ్డల్ని పోషించలేని వాజమ్మలకి పెళ్లెందుకు? పిల్లలెందుకు? ఛీ... మనిషి జన్మ ఎత్తినందుకు పౌరుషం వుండాలి... ఇంతకీ నా ఖర్మ! ఎవరిననీ ఏం లాభం?"

తాయారమ్మ యీ స్తోత్రం మాధవయ్యకి సుప్రభాతంలా రోజూ వినిపించేదే కనక ఆయన చలించలేదు. కాఫీ వాసన తగలగానే కుక్కిమంచంలోంచి లేచి చూరులోంచి పందుంపుల్ల లాగి నమలడం ఆరంభించాడు. అన్ని మాటలంటున్నా చీమ కుట్టినట్లయినా లేకుండా సావకాశంగా పళ్లు తోముకుంటున్న మొగుడ్ని చూసేసరికి తాయారమ్మకి తిక్క రేగింది.

"తిండికి తిమ్మరాజు – పనికి పోతరాజు. నాలుగు రాళ్లు సంపాదించడం చేతకాదు కాని వేళ వేళలకి కాఫీలకి, భోజనాలకి తయారు. పెళ్లాం అప్పడాలు వత్తి, వడియాలు పెట్టి, నీళ్లబిందెలు మోసి, పిండి విసిరి మేపుతూంటే తినడానికి సిగ్గిలా లేదో.... వరేయ్ వాసు! వెధవా! లేరా. వసే కామాక్షీ! లేవవే. బారెడు పొద్దెక్కినా మంచం దిగవు. ఆడదానివి కావులే, నీ బుద్ధి తగలడ్డట్టే, ఆ కాపురం అలా తగలడింది. అయ్యకి తగ్గ కూతురివి. కన్నకూతురు కాపురం చక్కదిద్దాలన్న యావ తండ్రికి లేదు. అయ్యని నిలబెట్టి ఆ డబ్బు తెప్పించి కాపురానికి పోవాలన్న ఆరాటం కూతురికి లేదు. అంతా ఒక్కలాంటి సంతే! ఈ పాడు సంసారం యీదడం నా వల్ల కాదింక. నల్గురిలో తలెత్తుకోలేక చచ్చిపోతున్నాను. అమ్మాయెందుకు కాపురానికి వెళ్లదు అని అందరూ ఆరా తీసేవారే! నా కూతురెందుకు కాపురానికి వెళ్లలేదో పూర్వోవాళ్లకే కావాలి. ఈ అడిగే వెధవలందరూ తలో పది యిచ్చి సాయం చెయ్యరాదూ? హుఁ నా నోరు నొప్పిగాని యీ యింట్లో ఎవరికీ చీమ కుట్టినట్లుందా? రావే తల్లీ! రా. మొహం కడుక్కుని కాఫీ సేవించు. పోయిన మొగుడు పోతే పోయాడన్నట్టు... పీడా వదిలిందని యీవిడగారు ఉద్యోగం వెలగబెడ్తుందిట! కూతురుని కాపురానికి పంపే సత్తా లేని యీ తండ్రిగారి వత్తాసు దానికి. వరేయ్ వాసు గాడిదా! లేవరా, దున్నపోతులా పడుకోడం కాదు, రెండు రోజులు ముసురు అంటూ స్కూలు ఎగగొట్టావు. పుస్తకాల దుమ్ము దులుపు... ఆ తండ్రికి తగ్గ తనయుడివి – పొట్ట కోసినా అక్షరం ముక్క లేదు. అటు వేదం లేదు, యిటు చదువు లేదు. రామ రామ ఏనాడు ఏ పాపం చేసుకున్నానో యీ మొగుడు, పిల్లలు, యింకెన్నాళ్లో యీ పాడుబతుకు. ఆ దేముడు నన్నెందుకు తీసుకుపోడో?"

తండ్రీ, పిల్లలు ఎవరూ ఆ మాటలు విననట్టే ఎవరి పనులు వాళ్లు చేసుకున్నారు. మాధవయ్యలో ఏనాడో చీము నెత్తురు హరించిపోయాయి. అన్ని తిట్టినా కోపం రాదాయనకి. పాపం తనని కట్టుకుని ఏం సుఖపడింది నిజానికీ! నల్గురు ఆడపిల్లల్ని, యిద్దరు మగపిల్లల్ని ఈ లోకంలోకి తేవడం తప్ప తను ఏం చెయ్యగలిగాడు, ఏం సుఖపెట్టాడు? పేద పురోహితుడింట్లో పుట్టి, పేద పూజారిని కట్టుకుని పిల్లలు, రోగాలు, చాకిరీ తప్ప ఏం సుఖపడింది. ఏదో జమీందారుగారు బతికున్నన్ని రోజులు తిండికి యిబ్బంది పడకుండా రోజులు గడిచిపోయాయి. ఆయనే వేణుగోపాలస్వామి మందిరం కట్టించి పూజారిని చేశాడు. దివాణం నించి ఏడాది గ్రాసం వచ్చేది. పండుగలు, పబ్బాలకి కొత్తబట్టలు పంపేవారు. పర్వదినాలకు పురాణశ్రవణం చెప్పించి, ఘనంగా సత్కరించేవారు. దేవాలయంలో భక్తుల దక్షిణలుండేవి. రెండు గదుల కొంప కట్టించి రెండెకరాలు పొలం రాసిచ్చి బీదబ్రాహ్మణుడి బాధ్యత తీర్చుకున్నాడు. ఆ మహారాజున్న రోజుల్లో భుక్తికి లోటు లేకుండా గడిచిపోయేది. అదిగో ఆయన పోయారు. జమీందారీలు పోయాయి. జమీలు మంటగలిశాయి. వాళ్లకే గతి లేదు. తమని ఆదుకొనేదెవరు? ఆయనుండగా యిద్దరు కూతుర్లకి బాగానే పెళ్లి చేశాడు. ఆ తర్వాతే కష్టాలు ప్రారంభం. మూడో కూతురికి ఎకరం పొలం అమ్మి చేశాకే దరిద్రం పట్టుకుంది. తిండి గింజలకే కరువొచ్చింది. కొడుకు రెక్కలు వచ్చి తన దారి తను వెతుక్కున్నాడు. తను, తన సంసారం, వాడి పాట్లు వాడివి. తండ్రి గోల పట్టదు. పట్టించుకునే శక్తీ లేదు. నాలుగో కూతురు ఎదిగి వచ్చింది. ఆదాయం లేదు, అప్పులు ఆరంభం అయ్యాయి. ఆఖరిది అందరిలోకీ చురుకైంది. ఆడపిల్లలకీ నాలుగక్షరం ముక్కలు రావాలి అనుకునే రోజులు వచ్చాయి. ఉచిత వేతనం,

బొగ్గులయిపోయాయని మొన్ననగా చెప్పాను. తెల్లారేసరికి గొంతులో కాఫీలు దిగాలి. పంచదార నిండుకుంది. ఆ పాలదాని ధర్మమా అని మానకుండా ఏ నీళ్లో పోస్తూంది. ఈ పూటకి రెండు చెంచాలు కాఫీపొడి పిన్నిగారింటినించి తెచ్చాను. బెల్లం ముక్క మరో యింట్లో ముష్టి. దిక్కుమాలిన ముష్టిబతుకు అయిపోయింది. ఈ సంసారం ఎప్పటికి తెల్లారుతుందో, దిక్కుమాలిన తడి కర్రలు ఊదలేక ప్రాణం కొడిగడ్తూంది. వాగివాగి చస్తుంది, అదే వూరుకుంటుంది అని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటారు. అయ్యో! ఇల్లాలే... ఎంతని కష్టపడ్తుంది? ఎంతకని అప్పులు తెస్తుంది? ఈ సంసారం దానిదొక్కరిదేనా అన్న జ్ఞానం వున్న మనిషయితే అలా దిమ్మచెక్కలా కూర్చుంటారా? పెళ్లాం బిడ్డల్ని పోషించలేని వాజమ్మలకి పెళ్లెందుకు? పిల్లలెందుకు? ఛీ... మనిషి జన్మ ఎత్తినందుకు పౌరుషం వుండాలి... ఇంతకీ నా ఖర్మ! ఎవరిననీ ఏం లాభం?"

తాయారమ్మ యీ స్తోత్రం మాధవయ్యకి సుప్రభాతంలా రోజూ వినిపించేదే కనక ఆయన చలించలేదు. కాఫీ వాసన తగలగానే కుక్కిమంచంలోంచి లేచి చూరులోంచి పందుంపుల్ల లాగి నమలడం ఆరంభించాడు. అన్ని మాటలంటున్నా చీమ కుట్టినట్లయినా లేకుండా సావకాశంగా పళ్లు తోముకుంటున్న మొగుడ్ని చూసేసరికి తాయారమ్మకి తిక్క రేగింది.

"తిండికి తిమ్మరాజు – పనికి పోతరాజు. నాలుగు రాళ్లు సంపాదించడం చేతకాదు కాని వేళ వేళలకి కాఫీలకి, భోజనాలకి తయారు. పెళ్లాం అప్పడాలు వత్తి, వడియాలు పెట్టి, నీళ్లబిందెలు మోసి, పిళ్లు విసిరి మేపుతూంటే తినడానికి సిగ్గెలా లేదో.... వరేయ్ వాసు! వెధవా! లేరా. వసే కామాక్షీ! లేవవే. బారెడు పొద్దెక్కినా మంచం దిగవు. ఆడదానివి కావుటే, నీ బుద్ధి తగలడ్డట్టే, ఆ కాపురం అలా తగలడింది. అయ్యకి తగ్గ కూతురివి. కన్నకూతురు కాపురం చక్కదిద్దాలన్న యావ తండ్రికి లేదు. అయ్యని నిలబెట్టి ఆ డబ్బు తెప్పించి కాపురానికి పోవాలన్న ఆరాటం కూతురికి లేదు. అంతా ఒక్కలాంటి సంతే! ఈ పాడు సంసారం యీదడం నా వల్ల కాదింక. నల్గురిలో తలెత్తుకోలేక చచ్చిపోతున్నాను. అమ్మాయెందుకు కాపురానికి వెళ్లదు అని అందరూ ఆరా తీసేవారే! నా కూతురెందుకు కాపురానికి వెళ్లలేదో వూర్లోవాళ్లకే కావాలి. ఈ అడిగే వెధవలందరూ తలో పది యిచ్చి సాయం చెయ్యరాదూ? హుఁ నా నోరు నొప్పిగాని యీ యింట్లో ఎవరికీ చీమ కుట్టినట్లుందా? రావే తల్లీ! రా. మొహం కడుక్కుని కాఫీ సేవించు. పోయిన మొగుడు పోతే పోయాడన్నట్టు... పీడా వదిలిందని యీవిడగారు ఉద్యోగం వెలగబెడ్తుందిట! కూతురుని కాపురానికి పంపే సత్తా లేని యీ తండ్రిగారి వత్తాసు దానికి. వరేయ్ వాసు గాడిదా! లేవరా, దున్నపోతులా పడుకోడం కాదు, రెండు రోజులు ముసురు అంటూ స్కూలు ఎగగొట్టావు. పుస్తకాల దుమ్ము దులుపు... ఆ తండ్రికి తగ్గ తనయుడివి – పొట్ట కోసినా అక్షరం ముక్క లేదు. అటు వేదం లేదు, యిటు చదువు లేదు. రామ రామ ఏనాడు ఏ పాపం చేసుకున్నానో యీ మొగుడు, పిల్లలు, యింకెన్నాళ్లో యీ పాడుబతుకు. ఆ దేముడు నన్నెందుకు తీసుకుపోడో?"

తండ్రీ, పిల్లలు ఎవరూ ఆ మాటలు విననట్టే ఎవరి పనులు వాళ్లు చేసుకున్నారు. మాధవయ్యలో ఏనాడో చీము నెత్తురు హరించిపోయాయి. అన్ని తిట్టినా కోపం రాదాయనకి. పాపం తనని కట్టుకుని ఏం సుఖపడింది నిజానికీ! నల్గురు ఆడపిల్లల్ని, యిద్దరు మగపిల్లల్ని ఈ లోకంలోకి తేవడం తప్ప తను ఏం చెయ్యగలిగాడు, ఏం సుఖపెట్టాడు? పేద పురోహితుడింట్లో పుట్టి, పేద పూజారిని కట్టుకుని పిల్లలు, రోగాలు, చాకిరీ తప్ప ఏం సుఖపడింది. ఏదో జమీందారుగారు బతికున్నన్ని రోజులు తిండికి యిబ్బంది పడకుండా రోజులు గడిచిపోయాయి. ఆయనే వేణుగోపాలస్వామి మందిరం కట్టించి పూజారిని చేశాడు. దివాణం నించి ఏడాది గ్రాసం వచ్చేది. పండుగలు, పబ్బాలకి కొత్తబట్టలు పంపేవారు. పర్వదినాలకు పురాణశ్రవణం చెప్పించి, ఘనంగా సత్కరించేవారు. దేవాలయంలో భక్తుల దక్షిణలుండేవి. రెండు గదుల కొంప కట్టించి రెండెకరాలు పొలం రాసిచ్చి బీదబ్రాహ్మణుడి బాధ్యత తీర్చుకున్నాడు. ఆ మహారాజున్న రోజుల్లో భుక్తికి లోటు లేకుండా గడిచిపోయేది. అదిగో ఆయన పోయారు. జమీందారీలు పోయాయి. జమీలు మంటగలిశాయి. వాళ్లకే గతి లేదు. తమని ఆదుకొనేదెవరు? ఆయనుండగా యిద్దరు కూతుర్లకి బాగానే పెళ్లి చేశాడు. ఆ తర్వాతే కష్టాలు ప్రారంభం. మూడో కూతురికి ఎకరం పొలం అమ్మి చేశాకే దరిద్రం పట్టుకుంది. తిండి గింజలకే కరువొచ్చింది. కొడుకు రెక్కలు వచ్చి తన దారి తను వెతుక్కున్నాడు. తను, తన సంసారం, వాడి పాట్లు వాడివి. తండ్రి గోల పట్టదు. పట్టించుకునే శక్తీ లేదు. నాలుగో కూతురు ఎదిగి వచ్చింది. ఆదాయం లేదు, అప్పులు ఆరంభం అయ్యాయి. ఆఖరిది అందరిలోకీ చురుకైంది. ఆడపిల్లలకీ నాలుగక్షరం ముక్కలు రావాలి అనుకునే రోజులు వచ్చాయి. ఉచిత వేతనం,

అంటూ గద్గద స్వరంతో ప్రణమిల్లి, చకచక తలుపు తాళం పెట్టి యింటివైపు వెళ్లాడు.

పెళ్లాం, కూతురు చూడకుండా అలమారులో పాత పంచాంగాల కింద హారతి పళ్లెం దాచాడు. ఉన్న ఊర్లో అమ్మితే గుళ్లో హారతిపళ్లెం అందరికీ గుర్తే. సాయంత్రం ప్రక్క వూరికి తీసికెళ్లి అమ్మాలి. తెల్లారి చీకట్నే గుడి తలుపులు తీసి వుంచి ఏ దొంగో జొరపడి హారతి పళ్లెం దొంగిలించాడని గొడవ చెయ్యాలి. ఆయనకంతకంటే గత్యంతరం లేదు. దేముడ్ని క్షమించమంటూ మనసులో లెంపలు వేసుకుని వెయ్యి దండాలు పెట్టుకున్నాడు. అయినా మనసులో పాపభీతి తగ్గలేదు. తిండి సయించలేదు.

"ఏం నాన్నా! అలా వున్నారు? వంట్లో బాగోలేదా?" కూతురు సానుభూతిగా చూస్తూ అడిగింది.

"ఏం లేదమ్మా!" తడబడ్డాడు మాధవయ్య.

"అందరికీ రోగమే, అడ్డెడు గిన్నెకేం రోగం లేదు" యీసడించింది తాయారమ్మ.

"అమ్మా! ఆ తినే రెండు ముద్దలన్నా తిననియ్యి ఆయన్ని కాస్త ప్రశాంతంగా" కూతురు తిరస్కారంగా తల్లిని చూస్తూ అంది.

"అవునే తల్లీ! నేనే గయ్యాళిని, రాక్షసిని, నా నోరే కనిపిస్తుంది. తండ్రీ కూతుర్లొక్కటే. నేనే పైదాన్ని, అమ్మశక్తిని."

"అనవే అను - అను. నీ నోటికి అడ్డూ అదుపూ వుందా? నీ నోటికి తాళం లేకా... యీనాడూ... యీ పనికి తలపడ్డా..." ఆయనేం మాట్లాడుతున్నదీ అర్థం కాగానే ఆవేశం చప్పున చల్లార్చుకుని చటుక్కున నోరు మూసుకుని అన్నం తినసాగాడు.

❖ ❖ ❖

చిన్న కునుకు తీసి, లేచి కాస్త పొద్దు వాలాక వున్న ఒక చిరుగుల లాల్చీ తొడుక్కుని చేతిసంచిలో హారతిపళ్లెం పెట్టడానికి అలమారు తీసి పాత పంచాంగాల కింద చెయ్యి పెట్టాడు మాధవయ్య. అంతే! గుండె గుభీల్మంది. పళ్లెం లేదు. ఆరాటంగా చకచకా పుస్తకాలన్నీ వెతికి చూశాడు. లేదు. పెట్టిన పళ్లెం యింతకీ ఎలా మాయమయింది? ఈలోగా ఏ దొంగ వచ్చాడు? ఎవర్ని అడగడం? చేసిన



దొంగతనం బయటపడదూ? అడగకుండా ఎలా వూరుకోటం? ఆయన గుండెల్లో దడ బయలుదేరింది.

"కామాక్షీ!" ఆయనకి తెలియకుండానే అరిచాడు.

కామాక్షి రాలేదు - కాని తాయారమ్మ కంయ్‌మంది. "పాడుకొంప! కాసేపు నడుం వాలుద్దామన్నా లేదు. ఎందుకలా రంకెలు పెడతారు? ఏం కావాలి?" నిద్ర మధ్యలో విసుక్కుంది.

"కామాక్షేది?" నెమ్మదిగా అడిగాడు.

"ఏదో పత్రికలు తెచ్చుకొస్తానని జానకి దగ్గరకెళ్లింది."

మాధవయ్య నీరుగారిపోయాడు. కామాక్షి తీయలేదు. వాసు స్కూలుకి వెళ్లాడు. పళ్లెం ఎలా మాయమయింది? ఆ భగవంతుడు తనమీద ఆగ్రహించి తను చేసిన వెధవ పనికి బుద్ధి చెప్పడానికి మాయం చేశాడా? అనుమానం తోచి గబగబ దేవాలయం వైపు వెళ్లాడు. గర్భగుడి తలుపు తీసి వుంది. ఆయన గుండె గుభేల్మంది. ఎదురుగానే వుంది హారతి పళ్లెం. తను పడ్డ కష్టం అంతా ఆ విధంగా వృథా అయిపోగానే ఏదో ఆవేశం, నిస్సహాయత, కసి, దుఃఖం, అవమానం ఆయన్ని ఊపేసింది. వ్రతం చెడ్డా ఫలం దక్కనందుకు ప్రాణం ఉసూరుమనిపించింది. మాయదారి దేముడు! ఎంత పని చేశాడు? దేముడు లేడని ఎవరన్నారు? ఉన్నాడు. ఎంచక్కా తన పళ్లెం తను వెనక్కి తెచ్చుకున్నాడు. ఉక్రోషం వచ్చింది మాధవయ్యకి. కసిగా దేముడ్ని చూశాడు. 'ఏమయ్యా వేణుగోపాలా! నలభై ఏళ్లుగా నీ సేవ చేసుకుంటూ నిన్నే నమ్ముకుని బతుకుతున్నానే. ఒక్కనాడన్నా నా కష్టాలకి జాలిపడి నన్నాదుకున్నావా? ఒక్క రోజు నేనున్నానని ముందుకు వచ్చి సహాయపడ్డావా? ఈనాడు కష్టాలలో ఉండి, తిండికి గతిలేక, కట్టుకున్న పెళ్లాం గడ్డిపోచలా తీసి పారేస్తూంటే, కన్నకూతురు కాపురం నిలబెట్టడానికి గత్యంతరం లేక నీ హారతిపళ్లెం అమ్ముకుందామనుకున్నాను. హు... భగవంతుడివి గాబోలు, భక్తుల కష్టాలలో ఆదుకోవాల్సినవాడివి, ఆదుకోకపోగా... నీ యింతోటి హారతిపళ్లెం కోసం కక్కుర్తిపడి లాక్కుపోయావా? వెండి హారతిపళ్లెంగాని తమ హారతికి పనికిరాదా? నా కడగండ్ల కంటే నీ హారతిపళ్లెం నీకెక్కువయిందా? ఎంత నిర్దయుడివయ్యా దేముడూ! నా కన్నకూతురు కాపురం కంటే నీ వెండిపళ్లెం నీకెక్కువా? హు... నీ కూతురు గాదుగా! నీకెందుకు బాధ? నీవసలుంటే, నీకు ఓ హృదయం వుంటే

యిలా చేస్తావా? నీవు నల్లరాయివయ్యా! అంతే ఉత్త రాతిబొమ్మవి. నిన్ను నమ్మి పూజించే వెఱ్రివెధవలం మేము. నీవు పాషాణానివి. ఇన్నేళ్ళుగా కొల్చినందుకు నీ మహిమ చూపు, లేదంటే... చూడు ఏం చేస్తానో?' పిచ్చివాడిలా ఆవేశంగా అరిచాడు. ఆయన వళ్లంతా చెమటలు పట్టాయి. మనిషి పూనకం వచ్చినవాడిలాగ ఊగిపోయాడు. నీ కోపానికి బెదరనులే... పో... పో పిచ్చివాడా! అన్నట్టు వేణుగోపాలస్వామి కదలక మెదలక అలాగే చిరునవ్వులు చిందిస్తూ నిల్చున్నాడు.

అది చూసేసరికి మాధవయ్య ఆగ్రహం అవధులు దాటింది. 'హ... నవ్వుతున్నావు గదూ! హ... నవ్వు. అంతకంటే నీకేం చేతనవును? ఇదిగో... నీ హారతిపళ్లెం తీసికెడుతున్నాను. నీ దిక్కున్నచోట చెప్పుకో... రా... ఏం చేస్తావో చెయ్యి...' ఆవేశంగా హారతిపళ్లెం తీయబోయాడు మాధవయ్య.

"నాన్నా!" చటుక్కున తలుపు చాటునించి కామాక్షి వచ్చింది. మాధవయ్య ఉలిక్కిపడ్డాడు కూతురిని చూసి.

"నాన్నా! దేముడి హారతిపళ్లెం దేముడికే వుండనీ నాన్నా! మనకింక అవసరం లేదు. నాన్నా! నాకీ వూర్లో స్కూల్లో ఉద్యోగం యిచ్చారు. రెండొందలు జీతం నాన్నా! చూశావా నాన్నా! దేముడు మనకి అపకారం చెయ్యలేదు. దేముడు మంచివాడు గనకే ఆ పళ్లెం అమ్మి డబ్బిచ్చి నన్ను అత్తవారింటికి వెళ్లి ఆ బాధలు పడకుండా చేశాడు. అంతా మన మంచికే చేశాడు చూశావా? నాన్నా! నన్నింక ఆ నరకానికి వెళ్లమనకు. నా కాళ్లమీద నేను నిలబడ్డాను. నన్ను నేను కడతేర్చుకోడమే గాదు, మిమ్మల్నీ కడతేర్చగలను. నన్నింక కొడుకనుకో" కామాక్షి గబగబా అంది.

కూతురి మాటలు విస్తుపోతూ విన్నాడు మాధవయ్య. "అయితే హారతిపళ్లెం తెచ్చి నీవా పెట్టేశావు యిక్కడ?" అయోమయంగా అడిగాడు.

"అవును నాన్నా! నీ వరస యివాళ నాకెందుకో అనుమానం అన్పించింది. ఇందాక అమ్మ దగ్గర అలా అన్నావు. వస్తున్నప్పుడు సంచిలో ఏదో తెచ్చి అలమరలో పెట్టావు. నాకనుమానం వచ్చి చూశాను. సరిగా అప్పుడే పోస్టులో నా ఉద్యోగం ఆర్డరు వచ్చింది. 'హారతిపళ్లెం' పవిత్ర కార్యానికి పనికొచ్చేది నాన్నా! దానితో నన్ను ఆ నీచుడింటికి కాపురానికి పంపడం ఆ దేవుడికీ ఇష్టం లేదు నాన్నా!" కామాక్షి శాంతంగా అంది.



మాధవయ్య ఇంకా అయోమయంగానే వేణుగోపాలస్వామి వంక చూశాడు. ఎప్పటిలాగే చిరునవ్వులు చిందించాడు వేణుగోపాలస్వామి.

'నన్ను తిట్టావు చూశావా అనవసరంగా' అన్నట్టనిపించింది ఆయనకి.

"నీ లీలలు చిత్రమైనవి తండ్రీ! నన్ను క్షమించు వేణుగోపాలా! నీ ముందు మేమెంతవారం? నా అజ్ఞానాన్ని మన్నించు" చేతులెత్తి నమస్కారం చేశాడు మాధవయ్య. ఆయన కన్నీటి పొరల మధ్య మసకమసకగా కన్పించాడు వేణుగోపాలస్వామి నవ్వుతూ.


**(మొదటి ప్రచురణ 1980 ప్రాంతం. స్వాతి, జ్యోతి – ఏదో గుర్తులేదు)**

**(నవ్య, ఆగస్టు 3, 2011)**

❖❖❖❖❖




❖❖❖❖❖



SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time.

## NOVEMBER 2019

శ్రీ వికారి సంవత్సర

కార్తీక శు చవితి to మార్గశిర శు చవితి

Su – Suddha Ba – Bahula/Krishna
Va – Varjyam R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).
Times applicable in NSW ACT VIC.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | పండుగలు/శెలవలు<br>9 – క్షీరాబ్ది ద్వాదశి<br>12 – కార్తీక పూర్ణిమ | **3**<br>శు షష్ఠి 6:55<br>పూర్వాషాఢ 4:30<br>వ 13:10 to 14:54 | **10**<br>శు త్రయోదశి 22:01<br>రేవతి 22:53<br>వ 9:39 to 11:25 | **17**<br>బ చవితి 0:37 బ పంచమి 23:48<br>ఆరుద్ర 4:46<br>వ 16:36 to 18:11 | **24**<br>బ ద్వాదశి 9:12<br>చిత్ర 18:18<br>వ 3:38 to 5:06<br>వ 23:29 to 0:58 |
| **MON**<br>R - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 5:56 19:21<br>8 5:49 19:28<br>15 5:44 19:35<br>22 5:41 19:41<br>29 5:38 19:48 | **4**<br>శు సప్తమి 8:21<br>ఉత్తరాషాఢ 6:30<br>వ 10:55 to 12:40 | **11**<br>శు చతుర్దశి 23:29<br>అశ్వనిపూర్తి<br>వ 20:30 to 22:14 | **18**<br>బ షష్ఠి 22:34<br>పునర్వసు 4:26<br>వ 12:14 to 13:47 | **25**<br>బ త్రయోదశి 6:33<br>స్వాతి 16:31<br>వ 21:45 to 23:14 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 6:14 19:53<br>8 6:07 20:01<br>15 6:01 20:08<br>22 5:56 20:16<br>29 5:53 20:23 | **5**<br>శు అష్టమి 10:27<br>శ్రవణం 8:57<br>వ 13:25 to 15:13 | **12** ●<br>శు పూర్ణిమ పూర్తి<br>అశ్వని0:49<br>వ 11:02 to 12:44 | **19**<br>బ సప్తమి 21:00<br>పుష్యమి 3:47<br>వ 16:08 to 17:40 | **26** ●<br>బ చతుర్దశి 4:09<br>విశాఖ 14:54<br>వ 18:42 to 20:13 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **6**<br>శు నవమి 12:48<br>ధనిష్ఠ 11:46<br>వ 19:54 to 21:42 | **13**<br>శు పూర్ణిమ 0:33<br>భరణి 2:20<br>వ 14:57 to 16:38 | **20**<br>బ అష్టమి 19:08<br>ఆశ్లేష 2:55<br>వ 14:16 to 15:46 | **27** మార్గశిరం<br>బ అమావాస్య 2:04<br>అనూరాధ 13:41<br>వ 19:09 to 20:42 |
| **THU**<br>R - 13:30 to 15:00 | | **7**<br>శు దశమి 15:22<br>శతభిషం 14:52 వ 22:02 to 23:50 | **14**<br>బ పాడ్యమి 1:06<br>కృత్తిక 3:33<br>వ 20:02 to 21:41 | **21**<br>బ నవమి 16:58<br>మఖ 1:36<br>వ 9:04 to 10:33 | **28**<br>శు పాడ్యమి 0:27<br>శు విదియ 23:22<br>జ్యేష్ఠ 13:06<br>వర్జ్యం లేదు |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **1** కార్తీకం<br>శు చవితి 6:26<br>జ్యేష్ఠ 3:04<br>వర్జ్యం లేదు | **8**<br>శు ఏకాదశి 17:52<br>పూర్వాభద్ర 17:45<br>వర్జ్యం లేదు | **15**<br>బ విదియ 1:16<br>రోహిణి 4:16<br>వ 9:57 to 11:35 | **22**<br>బ దశమి 14:29<br>పుబ్బ 0:00<br>ఉత్తర 22:16<br>వ 6:40 to 8:09 | **29**<br>శు తదియ 23:04<br>మూల 13:04<br>వ 11:28 to 13:04<br>వ 22:56 to 0:35 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **2**<br>శు పంచమి6:17<br>మూల 3:22<br>వ 1:45 to 3:22<br>వ 13:25 to 15:06 | **9**<br>శు ద్వాదశి 20:03<br>ఉత్తరాభద్ర 20:25<br>వ 4:25 to 6:12 | **16**<br>బ తదియ 1:06<br>మృగశిర 4:38<br>వ 13:05 to 14:41 | **23**<br>బ ఏకాదశి 11:55<br>హస్త 20:17<br>వ 5:58 to 7:26 | **30**<br>శు చవితి 23:33<br>పూర్వాషాఢ 13:45<br>వ 22:15 to 23:57 |

Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)

# స్వర్ణ పుష్పాలంకారము

**డా. ఉషా శ్రీదేవి కరుణాకర్, సిడ్నీ**

బంగరు మూర్తులకు మేలి రంగుల పూమాలల ఘన సత్కారము

భక్తి భావనా సహిత ప్రుదయవీణా నాద ఝుంకారము

కలుపు గోలుగ పనులు చక్కగ పంచుకొను సహకారము

ప్రేమపూరితమై విరిసిన చిక్కని స్నేహ చమత్కారము

అహంకార రహితమై మనోవికారాలకతీతమైన దైవ ప్రాకారము

మానస గుహ యందు శ్రీ భగవానుని సాక్షాత్కారము

ఆద్యంత రహితునికి స్వర్ణ పుష్పాలంకారము

మాలలు కట్టిన వారలకేమొ కడు ఆనంద దాయకము

చూచు వారలకేమొ నయనానందకరము ,

స్వర్గ సౌఖ్యానుభవము !!

❖❖❖❖❖

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖







❖❖❖❖❖


SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
· SOFTWARE TESTING
· PRE SALES ANALYSIS
· BUSINESS ANALYSIS
· AGILE TRAINING
CONSULTING SERVICES
· CONTRACT MANAGEMENT
· PAYROLL MANAGEMENT
· RESOURCE MANAGEMENT
· STAFFING
CONTACT : SREENI PILLAMARRI P: 0410 756 040 | E :BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

## సిడ్నీ తెలుగు అసోసియేషన్ దీపావళి సంబరాలకు విచ్చేస్తున్న మన తెలుగు కళాకారులకు వాహిని మాసపత్రిక ద్వారా హృదయపూర్వక స్వాగతం





❖❖❖❖❖









❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

## INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org

## పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం: ఇద్దరు అమ్మాయిలు (1970)

సంగీతం : కె.వి. మహదేవన్

గీతరచయిత: దాశరథి

నేపధ్య గానం: సుశీల

పల్లవి :

ఈ చల్లని లోగిలిలో... ఈ బంగరు కోవెలలో

ఆనందం నిండాలి... అనురాగం పండాలి... అనురాగం పండాలి

ఈ చల్లని లోగిలిలో... ఈ బంగరు కోవెలలో

ఆనందం నిండాలి... అనురాగం పండాలి ... అనురాగం పండాలి

ఈ చల్లని లోగిలిలో...

చరణం 1 :

పిల్లల పాపల అల్లరితో... ఈ ఇల్లంతా విలసిల్లాలి

పిల్లల పాపల అల్లరితో... ఈ ఇల్లంతా విలసిల్లాలి

పసుపు కుంకుమ కొల్లలుగా...

పసుపు కుంకుమ కొల్లలుగా... ఈ పచ్చని ముంగిట కురవాలి

ఈ చల్లని లోగిలిలో ....

చరణం 2 :

శుభముల నొసగే ఈ మందిరము... శాంతికి నిలయం కావాలి

శుభముల నొసగే ఈ మందిరము... శాంతికి నిలయం కావాలి

లక్ష్మి.. సరస్వతి పొందికగా ... ఈ ఇంటను కాపురం వుండాలి

ఈ ఇంటను కాపురం వుండాలి ....

ఈ చల్లని లోగిలిలో ....

చరణం 3 :

ఇల్లాలే శ్రీ అన్నపూర్ణగా.... ప్రతి రోజు ఒక పండుగగా

ఇల్లాలే శ్రీ అన్నపూర్ణగా.... ప్రతి రోజు ఒక పండుగగా

వచ్చే పోయే అతిధులతో....

వచ్చే పోయే అతిధులతో... మీ వాకిలి కళకళ లాడాలి

మీ వాకిలి కళకళ లాడాలి

ఈ చల్లని లోగిలిలో.... ఈ బంగరు కోవెలలో

ఆనందం నిండాలి... అనురాగం పండాలి... అనురాగం పండాలి

https://www.youtube.com/watch?v=yePt3hzGrcU

❖❖❖❖❖

# SIRI SAMPADA'S

## TELUGU VOICE OF AUSTRALIA

## WHY INVEST WITH US ?

Duplex villas starting at just ₹34.99lakhs

Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44

Assured monthly returns Upto ₹15000 a month

**+91 98854 54012 - +91 9908502222**

SIRI SAMPADA

Trust . Innovation . Tradition

www.sirisampada.com

In Association With



# తెలుగు అక్షరాలను ఆంగ్ల ఆల్ఫబెట్  మరియు స్పెల్లింగ్స్ లో వ్రాయడము మానుదాం

**శ్రీ శనగవరపు ఉమామహేశ్, మెల్ బోర్న్**

మానవ సమాజపు ఆవిష్కరణలలో మన ప్రాచీన భారతీయ భాషా మేధావులు కనుగొన్న శబ్ద శాస్త్రము మరియు అక్షరముల కూర్పు అత్యంత విజ్ఞానవంతమైనది . ప్రపంచము మొత్తము మీద,  ఇప్పటికీ కొన్ని వందల మాతృ భాషల, వేల మాండలికాల  భాషా వైవిధ్యత కేవలం భారతదేశంలో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయంటే దీనికి ముఖ్య కారణం, శక్తివంతమైన అక్షరాలు అనటంలో ఏమాత్రం సందేహం లేదు.



ఆంగ్ల ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న భారతీయులకు పిల్లలకు తమ మాతృభాషలో తర్ఫీదు ఇవ్వడం ఒక పెద్ద యజ్ఞం లాంటిది. దీనిలో అనేక సాధకబాధకాలు ఉన్నాయి ముఖ్యంగా 10 నుంచి 12 గంటలు ఆంగ్ల మాధ్యమాల్లో మరియు ఆంగ్ల ప్రభావిత చర్చల్లో తలమునకలు అవుతున్న కారణముగా మాతృ భాష కన్నా పిల్లల పైన ఆంగ్ల ప్రభావం ఎక్కువ .  అంతేకాకుండా తెలుగు అక్షరమాలను ఆంగ్ల ఆల్ఫాబెట్ లో వ్రాయడము, టైప్ చేయడము అనే అలవాటు తామరతంపరగా వ్యాప్తి చెందింది. దురదృష్టవశాత్తు శాస్త్రీయ సంగీతం గానీ తెలుగు పద్యం గానీ వ్రాయటానికి,  తెలుగు పిల్లలు పెద్దలు ఇంగ్లీష్ నే ఉపయోగించడం వలన అనేక భాషా ప్రమాదాలకు దారితీస్తున్నది.   తెలుగు సంగీతాన్ని, పద్యాన్ని, మాటలను  నేర్చుకునేటప్పుడు  రచనలను ఆంగ్లంలో వ్రాయటం వల్ల భావమే మారిపోయే ప్రమాదం ఉంది. ATTA అని వ్రాస్తే అది 'అత్త, ' అనో లేదా ' అట్ట'  అనో తెలియదు , RAMA అని వ్రాస్తే అది 'రామ' అనో లేదా 'రమ' అనో తెలియదు.

తెలుగును ఆంగ్లములో వ్రాసే పిల్లలకు పెద్దలకు, 26 ఆంగ్ల ఆల్ఫబేట్ కు బదులుగా వాడటానికి నేను "ఐ ఎస్ ఓ  15919" అంతర్జాతీయ పద్ధతి ని నేర్పించడము, ఆ పద్ధతిని ప్రచారము చేయడము జరుగుతోంది. .  వీటికి సంబంధించిన వర్క్ షాప్ తరగతులు లింగ్విస్టిక్ ల్యాబ్ మొదలైన అంశాలు వినూత్నమైన పద్ధతుల్లో ఏర్పాటు జరుగుతుంది. ఇవి స్వచ్ఛందంగా  నేరుగా గానీ, యూట్యూబ్, స్కయిప్ లేదా ఇతర సోషల్  మీడియా వ్యవస్థల ద్వారా గానీ అంతర్జాతీయంగా నిర్వహించబడుతున్నవి.

దీని కారణంగా పిల్లలలో పెద్దలలో  గణనీయమైన  ఆత్మ విశ్వాసం, మన భాష , అక్షరాల పట్ల ఆత్మ గౌరవం పెరగటం జరుగుతోంది.  ఈ తరగతుల్లో మన ప్రాచీన మన అక్షరాల్లో ఉన్నటువంటి శాస్త్రీయత ను,  ఈ అక్షరమాలలో రహస్యాలను పిల్లలకు, పెద్దలకు అర్థమయ్యేటట్లు నేర్పించడం జరుగుతున్నది. ఒకసారి ఐ ఎస్ ఓ వచ్చిన తర్వాత క్రమంగా వారికి తెలుగు లిపి గొప్పతనం అర్థమయ్యి మన భాష పట్ల ఆసక్తి పెరగడం మేము గమనించాం .

కనుక మన తెలుగు అక్షరాలను ఆంగ్ల ఆల్ఫబెట్ మరియు స్పెల్లింగ్స్ లో వ్రాయడము మానుదాం, తద్వారా మన పద కోశాన్ని పదిలంగా కాపాడుకుందాం.

❖❖❖❖❖

# అరటిపువ్వు వడ

**శ్రీమతి విజయ గొల్లపూడి**



మనకు ఫ్లెమింగ్టన్, పార్కీ మార్కెట్లల్లో అపుడపుడు అరటిపువ్వు దొరుకుతుంది. పెరట్లో అరటిచెట్టు ఉన్నవారికి అరటిపువ్వు తో వంటకాలు ఏమి చేయవచ్చు అని అడిగితే.... ఇదిగో వారికోసమే ఇక్కడ రెసిపీ ఇస్తున్నాము.

అరటిపువ్వుతో వడ

**కావలసిన పదార్థాలు-**

అరటిపువ్వు-1

ఉల్లిపాయ-1

అల్లం-చిన్నముక్క

కరివేపాకు-2 రెబ్బలు

బియ్యంపిండి 4 చెంచాలు

పచ్చిమిర్చి - రుచికి తగ్గట్టుగా 3-4

ఉప్పు - తగినంత

జీలకర్ర - చెంచాడు

శనగపప్పు - ఒక కప్పు

**తయారీ విధానం**: ముందుగా శనగపప్పు నానబెట్టాలి. వలుచుకున్న అరటిపువ్వును కచ్చాపచ్చాగా గ్రైండర్ లో రుబ్బుకోవాలి. ఇపుడు శనగపప్పు, అల్లం, మిర్చి గ్రైండ్ చేయాలి. అందులో తరిగిన ఉల్లిపాయలు, అరటిపువ్వు, బియ్యంపిండి, ఉప్పు, కరివేపాకు, జీలకర్ర, పచ్చిమిర్చి వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమం మరీ గట్టిగా కాకుండా అవసరమైతే కొద్దిగా నీరు చిలకరించుకోవాలి.ఇపుడు అన్నీ కలిపిన ఈ మిశ్రమంతో చిన్న ఉండలుగా చేతిలోకి తీసుకుని చేతితో వడలుగా నొక్కి కాగిన నూనెలో వేయించుకోవాలి.


కరకరలాడుతూ ఈ వడలు రుచిగా ఉంటాయి. అరటిపువ్వు అందుబాటులో ఉంటే ప్రయత్నిస్తారుగా మరి.

❖❖❖❖❖


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# గమ్యం

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ



సుందరమ్మగారి ఇల్లంతా మనవలు, మనవరాళ్లతో కోలాహలంగా ఉంది. ఆదివారం జరుగబోయే సీతారామయ్యగారి షష్టిపూర్తి మహోత్సవానికి అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా దేశాలలో స్థిరపడి, పేరు, ప్రతిష్ఠలు సంపాదించి, విజయకేతనం ఎగురవేస్తున్న కొడుకులు, కూతుళ్ళు, తల్లి, తండ్రి మీద ఉన్న ప్రేమాభిమానాలతో షష్ఠిపూర్తి తంతుని వేడుకగా భావించి, అందరూ ఆ శాంతినివాసంలో చేరారు.

తోడికోడళ్ళు అంతా ఒకచోట చేరి, వంటలూ, వార్పులు, పూజలు, ఆచారాలు ఒకటేమిటి అన్ని విషయాలు ముచ్చటించుకుంటూ,ఛలోక్తులు విసురుకుంటున్నారు. ఇక మగవారు తండ్రితో కలసి కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు, పిలువవలసిన అధిధుల గురించి పట్టిక తయారుచేయటంలో నిమగ్నులై ఉన్నారు.

ఇక పిల్లలంతా బామ్మ చుట్టూ చేరి తమకి కనిపించిన రంగుల బొమ్మల పుస్తకం 'చందమామా లోని కథ చెప్పమంటూ కోరస్ పాడారు. పిల్లలటీంకి బంటీ నాయకుడు. వాడిమాట మిగతా పిల్లలంతా వింటారు. బంటీ పెద్దమనవడు. ఒక ఏడాది బామ్మ దగ్గర పెరగటంతో, ఇటు భారతదేశ సంస్కృతికి, పాశ్చాత్య నాగరికతకు రెండింటికీ అలవాటు పడిన మనస్తత్వం. తెలుగు బాగానే మాట్లాడగలడు. పిల్లలందరి మాట కాదనలేక బామ్మ కథ చెప్పటం మొదలుపెట్టింది.

"అనగనగా కోసలదేశంలో ఒక రాజు ఉండేవాడు. ఆ దేశ  రాజకుమారుడు విద్యాభ్యాసానికై గురుకులం చేరటం, చదువు ముగించుకుని దేశాటనకు బయలుదేరటం" ఇలా కథలోకి అందరూ వెళ్ళిపోయి, బామ్మ చెప్పే కథను అందరూ శ్రద్ధగా వినసాగారు. "రాజకుమారుడు విదర్భదేశంలోకి ప్రవేశించి, అక్కడ దండోరాను ఆలకించాడు. దండోరా ఏమంటే, ఒక్కగానొక్క రాజకుమార్తెను వరించి, రాజ్యాన్ని పాలించడానికి, రాజు శూరసేనుడు దేశప్రజలకు, ఇతర రాజులకు పంపిన వర్తమానం అది. రాజకుమార్తె మరియు రాజ్యం దక్కాలంటే, సప్త సముద్రాలు దాటి, రాక్షస గుహలో ప్రవేశించి, రాక్షసుడ్ని ఛేదించి రావాలి. రాక్షసుడు సృష్టించే భీభత్సాలు, మాయలు, మంత్రాలతో దేశానికి ముప్పు వాటిల్లడంతో రాజు ఈ ప్రకటన చేసాడు. రాజకుమారుడు ఆ దండోరా విని, వివరాలు తెలుసుకుని సాహసయాత్ర ప్రారంభిస్తాడు. మార్గమధ్యంలో ఎదురయ్యే ఆటంకాలు, రాజకుమారుడు చేసే సాహసకృత్యాలు" అన్నీ బామ్మ కళ్ళకు కట్టినట్లుగా వర్ణించి చెప్పసాగింది.

"అతి భయంకరమైన కౄరమృగం జ్వాలలు వెదజల్లుతూ రాజకుమారుడు మీదకు రావడం, దాన్ని ఇంద్రవర్మ ఖడ్గంతో ఎదుర్కొని వధించడం,ఆ కౄరమృగం ఒక్కసారిగా పెద్దపెట్టున గర్జన చేస్తూ ప్రాణాలు వదలటం,ఆశ్చర్యం! ఆ ప్రదేశంలో మృగం మాయమై, గంధర్వుడు ప్రత్యక్షమై ఒక తివాచీని,మంత్రదండాన్ని ప్రసాదిస్తాడు. గంధర్వుడు మంత్రాన్ని పఠించే విధానం,తివాచీ,మంత్రదండంలోని మహిమల గురించి చెప్పి అదృశ్యమవుతాడు. మంత్రాన్ని పఠించగానే రాకుమారుడు చేరుకోవలసిన గమ్యం గురించి రహస్యాలు ఆకాశవాణి  తెలియచేస్తుంది.

కథ వింటూ బంటీ తన సందేహాన్ని వెలిబుచ్చాడు. "బామ్మా! ఇపుడే గనుక అటువంటి మాయలు, మంత్రాలు, తివాచీల్లాంటివి ఉంటే ఎంత బాగుండేది." అన్నాడు. చంటి, బుజ్జీ మిగతా అందరూ కూడా అవును, అవును అంటూ బంటీ సందేహాన్ని బలపరచారు.

బామ్మ మళ్ళీ చెప్పటం మొదలుపెట్టింది.

"బంటీ,చిట్టీ, బుజ్జీ"

కాలానికి,కాలానికి మధ్య ఎంతో అంతరం ఎపుడూ ఉంటూనే ఉంటుంది. మార్పు ప్రకృతిసహజం. దేశ, కాలమాన పరిస్థితులకనుగుణంగా ఎప్పటికపుడు అభివృద్ధి అన్నివిషయాలలో కొనసాగుతూనే ఉంటుంది. ఇంకా మీకు బాగా అర్థం కావటానికి కొన్ని ఉదాహరణలు చెపుతాను వినండి.

ఆ రాకుమారుడు చదువుకోసం గురుకులానికి వెళ్ళాడు. తర్వాత లోకజ్ఞానం కోసమై దేశాటనకు బయలుదేరాడు. ఇక్కడ మీ నాన్ననే చూడు. గతంలో డిగ్రీ చదవడానికి సిటీలో హాస్టల్ లో ఉండి, చదివాడు. అది అవగానే పోస్ట్ గ్రాడ్యుయేషన్ అంటూ అమెరికా వెళ్ళాడు. అమెరికా ఎలా వెళ్ళాడనుకున్నారు? అక్కడ యూనివర్సిటీ వాళ్ళు మీ నాన్నకు పరీక్షలో వచ్చిన హైయ్యెస్ట్ స్కోర్, ఇంటర్వ్యూలో కనబరచిన ప్రతిభ చూసి ముగ్ధులై, వాళ్ళే రమ్మంటూ స్పోన్సర్ లెటర్ పంపారు. ఫ్లైట్ టికెట్స్ కూడా వాళ్ళే పంపారు. అలా మీ నాన్న తన కన్న రంగుల కలలను నిజం చేసుకుంటూ విహంగంలా ఎగురుకుంటూ అమెరికా వెళ్ళిపోయాడు. కథలో చెప్పినట్టు, పూర్వకాలంలో తివాచీ మరేమిటో కాదు. పోల్చి చూస్తే అదే ఇప్పటి విమానం. గాలిలో విమానం ఎక్కడకు కావాలంటే అక్కడకు ఒకటి, రెండు రోజుల్లో గమ్యానికి చేరుస్తోంది. మరి ఇక మంత్రదండాన్నే తీసుకో! అదే ఈ కాలంలోని ఇంటర్నెట్. మీకు ఏ విషయం గురించి సమాచారం కావాలన్నా క్షణాల్లో మన ముందుంచుతోంది. ఇదంతా ఏమనుకున్నావ్? మానవుడు తనలోని మేధాశక్తిని వృద్ధి చేసుకుంటూ, అభివృద్ధిపథంలోకి పయనిస్తున్నాడు. సృష్టికే

ప్రతిసృష్టి చేస్తూ,భగవంతుడితో సవాల్ చేస్తున్నాడు. ఇంత అభివృద్ధి సాధించాలంటే, పూర్వకాలంలోనైతే తపస్సు చేసి, యజ్ఞయాగాదులు చేసి మహిమలు, వరాలు పొందేవారు. అదే ఈ కాలంలో చదువునే ఒక తపస్సుగా భావించి, తనకు ఇష్టమైన వృత్తిలో ఎవరికి వారు ప్రవేశించటానికి అవకాశాలున్నాయి. మనసులో వచ్చే చెడు ఆలోచనలను తరిమివేస్తూ, మెదడును నియంత్రించాలి. ఇక అప్పటి రాక్షసమాయలతో పోలిస్తే ఈ కాలంలో చెడుసినిమాలు, టివిలో వచ్చే వ్యర్థమైన కార్యక్రమాలు, డ్రగ్స్, ఆవేశకావేషాలు, మూమెంటరీ థాట్స్,క్షణికావేశాన్ని అదుపు చేసుకోగల్గితే, ప్రతి విద్యార్థి మొగ్గ ఎన్నో అద్భుతాలు సృష్టించి పువ్వువలె ప్రతిభాపాటవాలతో సువాసనలు వెదజల్లగలడు.

"బామ్మా!ఇన్ని విషయాలు, ఈ కాలంలో ఉండే కంప్యూటర్, ఇంటర్నెట్ ఇవన్నీ నీకు ఎలా తెలుసు?"

"ఓ చిట్టి తండ్రీ! కాలానికి తగ్గట్టు మనమూ ఎదగాలికదా!లేదంటే మరి బామ్మానీకేం తెలీదు పో! అంటారు మీరంతా. అన్నీ తెలుసుకోవాలనే జిజ్ఞాసయే నన్నింకా ఇలా ముందుకు నడిపిస్తోంది."

బామ్మా! నువ్వు చెప్పే విషయాలు వింటుంటే, నాకూ జీవీంలో ధ్యేయం పెట్టుకుని ఏదో సాధించి తీరాలన్న గట్టి పట్టుదల, తపన నాలో కల్గుతున్నాయి. ఇంకా నాకో సందేహం బామ్మా!"

"ఏమిటి! అడగరా నా వరాల తండ్రీ! నా దగ్గర నీకు మొహమాటమెందుకు?"

"మరి,మరే మన పనులు మనమే చేసుకుంటున్నప్పుడు ఇంకా దేవుడిని ఎందుకు పూజించాలి?"

"చాలా మంచి ప్రశ్నే వేసావు!"


**"దేముడు అంటే ఒక అద్భుతమైన ఊహాతీతశక్తి.** 'ఉన్నాడూ అని నమ్మితే తప్పకుండా మనతోనే ఉన్నాడు. రోజూ ఎదురయ్యే కష్ట నష్టాలను ఓర్చుకోవాలన్నా, మానవసంబంధాలలో ఎదురయ్యే ఇబ్బందుల్ని ధైర్యంతో ఎదుర్కోవాలనా ఇట్ ఈస్ ఎ డ్రైవింగ్ ఫోర్స్. జీవితాల్ని నడిపించే ఒక అపూర్వ శక్తి. నేను చెప్పే విషయాలు నీకు ఇప్పుడు అర్థం చేసుకునే స్థాయి లేకపోవచ్చు. కానీ ఈ విషయలు నీ అనుభవంద్వారా తెలుసుకుంటావు, నిజమే అని నీకు తర్వాత అర్థమవుతుంది. అనుభవాలే జీవిత పాఠాలు నేర్పుతాయి. **ఎక్స్పీరియన్స్ ఈస్ ద బెస్ట్ టీచర్ ఇన్ అవర్ లైఫ్.** ఒకవేళ తప్పు చేసినా అనుభవంద్వారా దాన్ని సరిదిద్దుకునే అవకాశం మనకు కల్గుతుంది.

పిల్లలూ సరే! ఇక బాగా రాత్రవుతోంది. ఇప్పటికే అందరూ బాగా ప్రయాణ బడలికతో అలసిపోయారు,పడుకోండి మరి."

కళ్ళు మూతలు పడుతూ ఉండటంతో పిల్లలంతా ప్రక్కల మీదకు వెళ్ళిపోయారు.

బంటీ బామ్మ చెప్పిన విషయాలన్నింటినీ మనసులో దాచుకునే ప్రయత్నం చేస్తూ, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, గమ్యం చేరుకోవాలనుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు.

❖❖❖❖❖


ARA VAULTS
SAFE DEPOSIT BOXES
SECURE YOUR VALUABLES
BULLION
JEWELLERY
DOCUMENTS
DATA
CURRENCY
WESTERN SYDNEY'S
MOST SECURE SAFE DEPOSIT BOXES
OWNED & OPERATED BY INDUSTRY EXPERTS
Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.
PH: 02 8326 7907
aravaults.com.au

# అమెరిక్వీన్ విక్టోరియా బ ర్త్ డే బహుమతి

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్,టెక్సస్

ప్రతీ ఏడూ ఉగాది సమయంలో అదో రకమైన ఆవేశం ఎందుకు తన్నుకొస్తుందో నాకు బాగానే తెలుసు. "దాన్ని ఆవేశం అనరు. పూనకం అంటారు" అంది మా క్వీన్ విక్టోరియా. "ఏదైతేనేం? నన్ను పూనేది దేవతైనా, దెయ్యం అయినా నువ్వేగా" అంటాను నేను. ఎందుకంటే ఎవరైనా నన్ను 'మీరు రోజు పూజ చేస్తారా, దేవుడికి దణ్ణం పెట్టుకుంటారా? మీ అభిమాన గాడ్ ఎవరు?' లాంటి ఇబ్బందికరమైన ప్రశ్నలు అడిగినప్పుడు ఓ దేవుడి పేరు చెప్తే మరో దేవుడి కి కోపం వస్తుందేమో అని "ఏమో, అవేమీ నాకు తెలీదు. నాకు దేవతయినా, దెయ్యం అయినా మా క్వీన్ విక్టోరియాయే" అని నేను ఎప్పుడూ సమాధానం చెప్తాను. నా వార్షిక ఆవేశానికి కారణం ఉగాది కానే కాదు. అందులోనూ ఈ ఏడాది వచ్చే 'దుర్ముఖి' లాంటి అరివీరభయంకర భయానక ముదనష్టపు పేరు లా ఉండే ఈ ఉగాది పండుగ అసలు కాదు. కానీ ఈ మార్చ్, ఏప్రిల్ రోజుల్లోనే ముచ్చటగా మూడు ముచ్చట్లు - మా ఆవిడ పుట్టిన రోజు, నా పుట్టిన రోజు, ఎన్ని సార్లు మర్చిపోదాం అనుకుంటే అన్ని సార్లూ టెంకి జెల్ల తో సహా గుర్తుకొచ్చే మా మూడు 'ముళ్ళ' బంధం పడిన రోజు – అన్నీ ఒక దాని తరువాత ఒకటి వరసగా వస్తాయి. ఒక వేళ నేను మర్చిపోయినా ఈ రోజుల్లో గూగులమ్మ, ముఖపుస్తకాల ధర్మమా అని ఒబామా నుంచి మా గడ్డి కోసే ఇల్లీగల్ ఫెర్నాండెజ్ గాడి దాకా ఈ తేదీల రహస్యాలు తెలుసుకుని నాకు పదే, పదే జ్ఞాపకం చేస్తూ కంప్యూటర్ శుభాకాంక్షలు చెప్పెయ్యడం ఓ చెప్పుకో లేని అవస్థ.

ఇప్పుడు తీరా మా క్వీన్ విక్టోరియా 'బర్ డే' ఎప్పుడో తెలిసి పోయాక ఆ మహాతల్లిని సంతోషపెట్టడానికి కొత్త ప్రణాళిక వెయ్యాలి కదా!. అన్నట్టు ఈ 'బర్ డే' ఏమిటా అని ఎవరూ కంగారు పడక్కర లేదు. ఈ మధ్య తెలుగు నాట ఎవరూ పుట్టిన రోజులు జరుపుకోవడం లేదు. నోరు తిరగక బర్త్ డే కూడా మానేసి కేవలం 'బర్ డే' మాత్రం చేసుకుంటున్నారు. ఓ సారి టీవీలో ఈ 'బర్ డే' ల మీద అరగంట ప్రత్యేక కార్యక్రమం వచ్చినప్పుడు ఆ కేకులు కోయుట, వాటి మీద ఇంగ్లీషులోనే హేపీ బర్త్ డే అని వ్రాయుట చూసి నేను ఆ విచిత్రమైన మాటకి అర్ధం కనిపెట్టేశాను. ఈ 'దుర్ముఖి' నామ వత్సరంలో మా క్వీన్ విక్టోరియా 'బర్ డే' కి పొరపాటున పాత బహుమతి లాంటిదే మళ్ళీ ఇస్తే 'పండగ నాడు కూడా పాత మొగుడేనా?' అని ఆవిడ కించిత్తు విచారించి నాకు 'పాత మొగుడి' ట్రీట్ మెంటే ఇచ్చే అవకాశం ఉంది. అసలు ప్రపంచవ్యాప్తంగా మొగుళ్ళు పెళ్ళాలకి బహుమతులు ఇచ్చేది సదరు ట్రీట్ మెంట్ తప్పించుకుని కనీసం ఆ రోజైనా ప్రసన్నం చేసుకోడానికే కదా!

మరి ఈ 'దుర్ముఖి' లో ఆవిడ 'బర్ డే' కి ఏ కొత్త రకం బహుమతి ఇచ్చి ఆపదనుంచి తప్పించుకోవాలా అని తెలుగు టీవీ చూస్తూ ఆలోచిస్తూ ఉండగా ఓ గొప్ప ఆలోచన వచ్చింది. వెంటనే "అమెరికాలో పాంకోళ్ళు ఎక్కడ దొరుకును" "పావుకోళ్లు అమెరికాలో అమ్మబడు దుకాణములు", ఇలా...రక రకాలుగా గూగుల్ వారిని, యాహూ వారిని, బింగ్ వారినీ అడిగాను. 'ఏమిటా వెధవ ప్రశ్న. మాకు అర్ధము కాలేదు' లాంటి స్పందనలు వచ్చే సరికి "భరతుడు ముందు నెత్తిన పెట్టుకుని ఊరేగి తరువాత సింహాసనమున పెట్టి పూజించిన పాద రక్షలు" అని కంప్యూటర్ లో కొట్టాను. 'వెంటనే ఎవరా భరతుడు? ఆయనికి అదేం మాయ రోగం?' అని తిరుగు టపాలో ప్రశ్న వచ్చింది. 'ఓహో. కంప్యూటర్ లో సమాధానాలు ఇచ్చే ఈ నాటి కుర్రాళ్ళకి

మెగా పవర్ స్టార్ రామ్ చరణే కానీ పాపం భరతుడు గారు తెలియదు కదా " అనుకుని "వివాహ ముహూర్తమునకు ముందు కాశీకి పోతున్నట్టు నటించే సమయంలో పెళ్లి కుమారుడు వేసుకుని కింద పడబోయే చెప్పులు" అని కొట్టగానే గూగుల్ లో పెళ్లి మీద వంద పేజీలు, చెప్పుల మీద మరో వంద పేజీలు, మా అమ్మాయికి ముగ్గురు H1B పెళ్లి కొడుకుల సంబంధాలూ వచ్చి పడ్డాయి.

"యస్. మొత్తానికి చెప్పుల సమాచారం పట్టేశాం" అని ఆనందంగా ఆ చెప్పుల పేజీలు చూస్తే అవన్నీ "అసెంబ్లీలో చెప్పు తీసిన రోజా", 'ట్రంప్ మీద చెప్పులు విసిరిన హిలరీ' 'బాటా చెప్పుల ధర తగ్గింపు' 'అమరావతిలో చెప్పుల పరిశ్రమ కోసం బాబు జపాన్ యాత్ర' వగైరా వార్తలే కానీ నాకు కావలసిన పాంకోళ్ల సమాచారం లేనే లేదు. పోనీ పాంకోళ్ళు దొరక్కపోతే ఆ నాటి మహా రాజులు, ఈ నాటి ఐసిస్ & తాలిబాన్ వాళ్ళు, ఇండియా అమ్మాయిలని ప్రేమించిన అమెరికా "యూతు" పవిత్ర భారతీయుల్లాగా ఫీలయిపోవడానికి సిల్కు కుర్తాలు, పజామాలతో వేసుకునే చమ్కీ చెప్పులతో సరిపెట్టుకుందాం అనుకున్నాను. పైగా ఆడవాళ్ళు పాంకోళ్ళు వేసుకోడం నేను ఎప్పుడూ చూడ లేదు. అంచేత నాకు పని జరగడానికి ఎత్తుమడమల జోడైనా పరవా లేదు.

అసలు ఈ జోళ్ళ అవసరం రావడానికి కారణం తెలుగు టీవీ చానెల్ వాళ్ళే. ఎందుకంటే వారు చూపిస్తున్న పనికి రాని అమెరికా వార్తా విశేషాలలో అతి ముఖ్యమైనది గత ఆరేడు నెలలుగా అమెరికాలో ప్రతీ ఊరికీ జరుగుతున్న చెప్పుల ఊరేగింపు. ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన స్క్రిప్ట్ ప్రకారం జరుగుతోంది. పూర్వం ఎన్నికలలో ఓట్ల కోసం ఎన్టీఆర్ గారు చైతన్య రథం, అద్వానీ గారి రథ యాత్రలూ మొదలైన రాజకీయ యాత్రలు సవాలక్ష జరిగాయి కానీ సాక్షాత్తూ బాబా గారే ఓ అమెరికా పురోహితుణ్ణి పూని తన చెప్పులని ఊరేగింపుగా ఏదో ఒక ఊళ్లో కాదు...ఏకంగా అలాస్కా నుంచి బోస్టన్ దాకా అమెరికా అంతటా యాత్ర చెయ్యడం ఇదే మొదటి సారి. భక్తులు వెబ్ సైట్ లో ముందే పాదుకల పూజకి అపాయింట్ మెంట్ బుక్ చేసుకోవాలి. పెద్ద వేన్ లో పురోహితుడు గారు మొత్తం సరంజామాతో రాగానే పరవసిస్తూ యజమాని నెత్తిన బాబా గారి చెప్పులూ, యజమానురాలు బాబా గారి ఫోటో పట్టుకుని, పట్టు వస్త్రములు కట్టుకుని, నుదుట నిలువుగానో, అడ్డంగానో, ఎందుకైనా మంచిది రెండు రకాల గానో విభూది పెట్టుకుని ఓ వందమంది స్నేహితులని పిలిచి పూజ చేసి మళ్ళీ దక్షిణ తాంబూలాలు సమర్పించి తరిస్తారు. ఇక తెలుగు టీవీ చానెల్ వారు అమెరికా అధ్యక్షుడి ఎన్నికల వార్తలు కూడా కట్ చేసి దీని కోసం రెచ్చిపోతారు. ఆ పురోహితుడు గారి సౌండ్ బైట్ లో "ఈ ఇంటి వారు చేసుకున్న పాదపూజ కి బాబా గారు ఎంతో సంతోషించి ఆయురారోగ్యాలు ప్రసాదించారు' అని ప్రకటించి అవి ఇంకా ఎక్కువ కావాల్సిన అమెరికా వారి కోసం తమ వెబ్ సైట్ వివరాలు, విరాళాల ఆవశ్యకత వివరించి చెప్తారు. ఇక ఆ ఇంటి యజమాని కొండొకచో అతగాడి భార్య ఆ మైకు లాగేసుకుని తమ ఇంటికి వచ్చి వరాలిచ్చిన బాబా గారికి, ఆ వరాలిప్పించిన పురోహితుడు గారికీ, తమ పేద్ద భవనంలో భజనలో పాల్గొని భోజనం చేసి తరించిన వంద మంది బంధుమిత్ర సపరివారానికీ, ప్రపంచంలో అందరికీ ఇది చూపించిన టీవీ వారికీ ఆవేశంగా ఇంగ్లీషులో ధన్యవాదాలు చెప్పి తెలుగులో అలిసి పోతారు.

అంత హంగామా లేకపోయినా ఆవిడ 'బర్ డే' కానుక గా మా క్వీన్ విక్టోరియా చెప్పులని నెత్తిన పెట్టుకుని నేను మా వీధిలో ఓ సారి ఊరేగి ఇంట్లో పాద పూజ చేస్తే ఆవిడ సంతోషిస్తుంది కదా అనేదే నా బ్రిలియంట్ కొత్త ఆలోచన. కానీ అసలు పాంకోళ్ళు ఎక్కడా దొరక లేదు. అంతే కాక ఆడవాళ్ళు పాంకోళ్ళు వేసుకుంటారా లేక అది కేవలం మగవాళ్ళ సొంతమా అని కూడా నాకు తెలీదు. ఇక నాపుట్టిన రోజు కూడా ఈ రోజుల్లోనే కాబట్టి వెరైటీ గా నా చెప్పులు ఆవిడ నెత్తిన పెట్టి, ఆవిడ ఫోటో

నేను పట్టుకుని సరదాగా ఊరేగితే ఎలా ఉంటుందీ అని అనుమానం వేసి మా అబ్బాయిని సలహా కోసం పిలిచాను. వాడు అమెరికా బుద్ధిహీనుడు కాబట్టి నేను మాట్లాడేది వాడికి అక్షరం ముక్క కూడా అర్థం అవ లేదు. వాడికి అర్థం అవడం కోసం ఈ బాబా ఊరేగింపు, పాదుకల పూజ అంటే ఏమిటో తెలుగు టీవీ లో చూపించి మళ్ళీ నా ప్లాన్ చెప్పాను. అది చూసి వాడు ఒక వికటాట్టహాసం చేసి "ఐ హేవ్ ఏన్ ఐడియా. హౌ అబౌట్ ఇఫ్ అక్కా కేరీస్ అమ్మాస్ చెప్పులు ఆన్ హర్ హెడ్ అండ్ ఐ కెరీ యువర్ ఫోటో ఆల్సో. అప్పుడు మొత్తం ఫేమిలీ సెలబ్రేషన్ అవుతుంది. మనం నలుగురం వీధిలో ఊరేగుతుంటే హేలోవీన్ పార్టీ లా ఫన్నీ గా ఉంటుంది' అన్నాడు వేళాకోళంగా....అనేసి "బట్....నీ ఫోటోకి దండ వేస్తాను. దట్ విల్ లుక్ రియల్ నైస్...సీ దట్ బాబా ఫోటో విత్ ఎ గార్లాండ్"... అన్నాడు.

'నోర్ముయ్, వెధవా...అప్పుడే నా ఫోటో కి దండ వేస్తావా?' అని వాణ్ణి అడ్డమైన తిట్లూ తిడదాం అనుకుంటూ ఉండగా మా క్వీన్ విక్టోరియా మా దేవుడి గదిలోంచి గబ గబా వచ్చి "ఈ సైజు సరిపోతుందా, ఇంకా పెద్దది కావాలా? అని అడిగింది. ఆవిడ చేతుల్లో మా దేవుడి గదిలో ఉండే బాబా గారి ఫోటో ఉంది. నా మొహం లో రంగులు మారడం తో "అదేనోయ్ మొగుడూ, ఈ నెల నీ బర్ డే కదా....నీకు సరి కొత్త రకం గిఫ్ట్ గా బాబా గారి పాదుకల పూజకి వచ్చే వారం బుక్ చేశాను. ఎంత బాగా మాట్లాడారో ఆ పూజారి గారు. బాబా గారి ఫోటో నువ్వు పట్టుకుంటానంటే పాదుకలు నేను శిరస్సు మీద పెట్టుకుంటాను. ఇట్ ఈజ్ అప్ టు యూ" అంది మా క్వీన్ విక్టోరియా.

❖❖❖❖❖

**కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి** అనగా కార్తీక మాసములో శుక్ల పక్షము నందు **పున్నమి** తిథి కలిగిన 15వ రోజు. కార్తీకమాసములో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి అనేది హరి, హరులకు అత్యంత ప్రీతికరమైన మాసం. అన్ని మాసాల్లోను ఈ కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత కలిగినది అని వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. 'శివునికి , విష్ణువునకు ఇద్దరికీ ఎంతో ఇష్టమైన మాసం కావున , కావున మానవాళికి వారిద్దరిని కొలిచి తరిస్తే వారి శుభ అనుగ్రహం పొందడానికి తగిన మాసమని దీనికి ఎంతో 'ప్రాశస్త్యం' కలిగినది అని పురాణాలుతెలుపుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్రమైనదే. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి దినాలు ఒకదానికంటే మరొకటి అధిక ప్రభావవంతమైనవి. నెలరోజులూ చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం మరొక ఎత్తు. అందువల్ల అనేక వ్రతాలు, పూజలు, కృత్యాలకు, దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనీ పురాణాలు వివరిస్తున్నాయి.



❖❖❖❖❖

# సంగీతనాదామృతం

డా. పద్మ మల్లెల, సిడ్నీ



సంగీత నాదామృతం లో ఇప్పటివరకూ మనం స్వరప్రకరణం, కొంతవరకూ తాళప్రకరణం ఇంకా కొంతవరకూ సంగీత చరిత్ర మొద లయిన మరియు కొంత వరకూ సంగీత లక్షణ కారుల గురించి ముచ్చటించు కున్నాము కదా ఇక ఇప్పుడు కొంత రాగ ప్రకరణం గురించి తెలుసు కుందాం.

ఈ రాగం అనే పదం కేవలం భారతీయ సంగీతంలో మాత్రమే కనబడే ప్రక్రియ. స్థూలంగా రాగం అనే పదాన్ని నిర్వచించాలంటే స్వరముల యొక్క సంగీతపరంగా అర్ధవంతమైన వ్యక్తీకరణ అని చెప్పుకోవచ్చు. అనగా ఇంతకుముందు సంచికలలో చెప్పిన 22 musical frequencies నించి ఏర్పడిన 16 స్వరస్థానాలని అను సరించి ఏర్పడిన 7 స్వరాలయొక్క క్రమబద్ధమయిన సంచారాలను రాగం అని చెప్పవచ్చు. ఈ స్వరసమూహం ఒక్కొక్క రాగానికి పైన చెప్పిన 16 స్వరస్థానాలలో ఏదో ఒకటి తీసుకుని స్థిరంగా ఉంటుంది.
కనుక ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. శ్రీ ఏకా సుబ్బారావు గారు రచించిన క్రొత్త సంగీత విద్యా దర్పణం అనే పుస్తకంలో రాగం అనే పదానికి నిర్వచనం ఈ విధంగా ఉంది “స్వర వర్ణములచే అలంకరింపబడినదై జనుల చిత్తమునకు రంజకమయిన ధ్వని రాగమనబడును”. ఈ రాగాల క్రమ బద్ధీ కరణ సాంకేతిక పరంగా కర్ణాటక సంగీతంలో ఉన్నంత ఉత్కృష్టమైన విధానం ప్రపంచ సంగీత విధానాలలో ఏ ఇతర సంగీత విధానాలలో లేదని చెప్పటం బహుశా అతిశయోక్తి కాదు. ఇందులో మన హిందూ స్థానీ సంగీతం కూడా కర్ణాటక సంగీతంతో సరితూగదు. ఇదే మన సంగీతానికి ఒక చక్కని శాస్త్రీయతను తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు.

It made our music a science as well as an art form and helped develop a very strong musicology (which not many performing musicians are taking care of and a bifurcation of performing musicians and musicologists has developed. This again is a very big topic which should be discussed separately.)

సంగీతశాస్త్రం (musicology) యొక్క పరిజ్ఞానం కొంతవరకూ సంగీతంలో మనోభావ ప్రకటనకు కూడా ఉపయోగ పడుతుందని నా అభిప్రాయం. కనుక నాకున్న పరిమిత మయిన జ్ఞానంతో ఈ రాగాలయొక్కవివరాలనూ, విభజననూ విశదీ కరించటానికి ప్రయ త్నిస్తాను.

మొదటగా ఈ రాగాలు 'జనక' మరియు 'జన్య' రాగాలు గా, విభజింప బడ్డాయి. జనక రాగం అనగా ఏ రాగ ఆరోహణ, అవరో హణ లో ఎటువంటి వక్ర గమనం లేకుండా 7 స్వరాలు క్రమంగా ఉంటాయో వాటిని జనక రాగాలు అంటారు. అంతే కాకుండా ఆరోహణ, అవరో హణలు రెండింటిలో ఒకటే స్వరస్థానాలు కలిగి ఉండాలి. వీటిసే రాగాంగ రాగాలు, మేళకర్త రాగాలు, కర్త రాగాలు, సంపూర్ణ రాగాలు, పేరెంట్ రాగాలు, ఫండ మెంటల్ రాగాలు మరియు రూట్ రాగాలు అని కూడా పిలుస్తారు. జన్య రాగాలు అంటే derivative రాగాలు లేక వర్జ్య లేక secondary రాగాలుగ వ్యవహరిస్తారు. ఇక వీటి విభజన గురించి ఇంకా లోతుగా చర్చించుకునే ముందు ఆరోహణ, అవరోహణల నిర్వచనాలను గురించి తెలుసుకుందాం. As explained earlier music as a science. it makes it important here to understand the definitions of the technical terms which makes music to be classified as a science. పాఠకులు మధ్యలో ఆంగ్ల భాషా ఉపయోగాన్ని మన్నించాలి. ఇది పాఠకుల ప్రయోజానార్ధమే అని గమనించ ప్రార్ధన. కొన్ని భావాలు కొన్ని భాష లలో బాగా అర్ధమవు తాయని అవ్వాలన్న అభిలాష, మరియు ఈ వ్యాస పరంపరల ద్వారా కొంతయినా సంగీతం సామాన్యులకి బోధ పడాలనే నా తపనగా పాఠకులు గుర్తించ ప్రార్ధన. ఇప్పుడు ఆరోహణ అంటే 'సరిగమపదని' లకి 1 నుం 7 సంఖ్యలు ఆపాదిస్తే 1 నుండి 7 వరకూ క్రమంగా హేచ్చే క్రమా న్ని 'ఆరోహణ' అనీ, మరియూ 7 నుండి 1 క్రిందికి వచ్చే క్రమాన్ని 'అవరో హణ' అని పేర్కొంటారు. కనుక జనక రాగాలు పైన విశదీకరించిన విధంగా ఆరోహణ అవరోహణలను కలిగి ఉంటాయి. ఇక ఈ క్రమంనుండి ఏర్పరచకలిగిన చిన్న క్రమ స్వర గుఛ్ఛాలను ఉదా|| 'సరిగ, రిగమ' వంటి వాటిని ఆ రాగ మూర్చనగా పేర్కొనవచ్చు.

ఇక ఈ జనక రాగాలు సంఖ్యాపరంగా 72 ఉన్నాయి. వీటిని తిరిగి రెండు భాగాలుగావిభజించారు. మొదటి 36 రాగాలలో మధ్యమము యొక్క ప్రకృతి బేధమయిన శుద్ధ మధ్యమము ఉంది కనుక వీటిని 'శుద్ధమధ్యమరాగాలు' అని మిగిలిన 36 లో మధ్యమము యొక్క మరియొక బేధమయిన ప్రతి మధ్యమం ఉంది కనుక తదుపరి 36 ను ప్రతి మధ్యమ రాగాలంటారు. వీటిసే ముందు 36 పూర్వ మేళాలని తదుపరి 36 ఉత్తర మేళాలని కూడా అంటారు. ఇక వీటి తదుపరి విభజనలో 72 మేళాలని 12 చక్రలుగా వాటిలో తిరిగి 6 చక్రాలు శుద్ధ మధ్యమం తోను తదుపరి 6 ప్రతి మధ్యమ రాగాలు కలిగి ఉన్నాయి. ఈ చక్రాల పేర్లు వరుసగా మొదటిది ఒక చంద్రుడు కనుక ఇందు చక్రం , రెండు నేత్రాలననుసరించి నేత్ర ,మూడవది త్రేతాగ్నులు కనుక అగ్ని, 4వది వేద(4వేదాలు) , 5 బాణాలు కాబట్టి బాణ, 6 ఋతువుల పేరున ఋతు చక్రం, 7 ఋషుల వలన ఋషి చక్రం, 8 వసువులు కనుక వసు చక్రం, 9 బ్రహ్మ లవలే బ్రహ్మ చక్రం, దశ దిశ ల లాగా 10 వ చక్రం దిశి చక్రం, 11 వది రుద్ర (ఏకాదశ రుద్రులు) ఇక చివరగా ద్వాదశ ఆదిత్యులు కనుక చివరి చక్రం ఆదిత్య చక్రం గా పేర్కొన బడ్డాయి.

ఇక మనం చర్చించుకుంటున్న కీర్తనల పరంగా దీపావళి సంచిక కనుక త్యాగరాజ స్వామి వారు రచించిన 3వ మేళకర్త అయిన గానమూర్తి రాగం లోని 'గానమూర్తే' అసే ఒక అపురూపమయిన కీర్తనను పరిచయం చేసుకుందాం. త్యాగరాజ స్వామి 'నౌకా చరిత్రం' అనే గేయనాటిక కృష్ణుని మీద రచించినప్పటికీ మనం ప్రస్తుతం మేళకర్త రాగాల గురించి ప్రస్తావించు కొంటున్నాం కనుక, అంతేకాక కీర్తన చరణంలో నరకుని ప్రస్తావన ఉండటం చేత దీపావళి సంచికను పురస్కరించుకొని ఈ కీర్తన ఎంచుకున్నాను. కీర్తన సాహిత్యం:

పల్లవి:

గానమూర్తే శ్రీ కృష్ణ వేణు

గాన లోల త్రిభువన పాల ||గానమూర్తే||

అను పల్లవి:

మానినీ మణీ శ్రీ రుక్మిణీ

మానసాపహార మారజనక దివ్య ||గానమూర్తే||

చరణం:

నవనీత చోర నంద సత్కిషోర

నరమిత్ర ధీర నరసింహ శూర

నవమేఘ తేజ నగజా సహజ

నరకాంత కాజ నతత్యాగరాజ || గానమూర్తే||

త్యాగరాజ స్వామి వారి సంగీత సాహిత్య ప్రశస్తికి ఈకీర్తన ఒక మచ్చు తునక. ఎలా అంటే కీర్తన మొదలే రాగముద్రతో ఉంది అంటే రాగం యొక్క పేరును సూచిస్తుంది. (Signature with raga name)ఇది సాధారణంగా దీక్షితుల వారి కీర్తనలలో బాగా కనపడుతుంది. ఇక మన అందరికీ చిర పరిచితమయిన రుక్మిణీ కళ్యాణ ఘట్టం అను పల్లవి లో ఉంది. చరణం ఆఖరి వాక్యాలు పరిశీలించినట్టయితే నేను

ఈ కీర్తన ఎంచుకున్న ఉద్దేశ్యం అవగతమవుతుంది. (సశేషం)

శ్రీ టి ఎన్ శేషగోపాలన్ ఆలపించిన ఈ కీర్తన లింకు ద్వారా విని ఆనందించండి

https://www.youtube.com/watch?v=ZwQ6TsBoxz8..

❖❖❖❖❖





❖❖❖❖❖



# బాలవాహిని

**వినదగునెవ్వరు చెప్పిన**

**విని నంతనే వేగపడక వివరింపదగున్**

**కనికల్ల నిజము తెలిసిన**

**మనుజుడెపో నీతిపరుడు మహిలోసుమతీ!**

**భావం:** మంచిబుద్ధికలవాడా! ఎవరు ఏమి చెప్పినా దానిని శ్రద్ధగా వినాలి. అయితే విన్న వెంటనే తొందరపడి ఒక నిశ్చయానికి రాకూడదు . బాగా ఆలోచించి తెలుసుకొని, ఆ చెప్పిన విషయం అసత్యమో, సత్యమో అని ఎవరు తెలుసుకుంటారో వారు నీతి తెలిసినవారు. సుమతీ శతకంలో ఇది బాగా ప్రసిద్ధిచెందిన పద్యం. తరచుగా ఈ పద్యాన్ని అందరూ వాడుతుంటారు. ఎప్పుడైనా ఎవరైనా ఏదైనా విషయాన్ని చెప్పినప్పుడు దానిని శ్రద్ధగా వినాలి. అవతలి వారికేం తెలియదు అనుకోకూడదు. విన్న తరవాత తొందరపడి ఆ విషయం మీద ఒక నిర్ణయానికి రాకూడదు. వారు చెప్పిన విషయంలో ఎంత నిజం ఉందో, ఎంత అబద్ధం ఉందో ముందుగా తెలుసుకోవాలి. ఎవరైతే అలా తెలుసుకోగలుగుతారో వారిని నీతిపరులుగా చెప్తారు. తొందరపాటుతనం ఉండకూడదని బద్దెన ఈ పద్యం ద్వారా నీతిని బోధించాడు. తొందరపడి నిర్ణయం తీసుకుంటే అప్పుడు నష్టపోవడమేకాక, ఆ తరవాత కూడా

బాధపడవలసి ఉంటుంది.

## పొడుపు కథలు

1. ఇంటిలో మొగ్గ, వీధిలో పువ్వు - గొడుగు

2. ఆకాశంలో ఉంటుంది కానీ మేఘం కాదు

తోకతో ఉంటుంది కానీ ఎద్దు కాదు

అటు ఇటు ఎగురుతుంది కానీ పక్షి కాదు

పట్టు తప్పితే చాలు పరుగులేస్తుంది

గాలిపటం

3. దేశదేశాలకు ఇద్దరే రాజులు

సూర్యుడు, చంద్రుడు

❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ



# నేపాల్ యాత్రా విశేషాలు

శ్రీమతి షామీర్ జానకీదేవి, హైద్రాబాద్

శ్రీ మహాగణపతి యాత్రా స్పెషల్, సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆత్మీయులుగా ఉంటూ తన దైన ముద్ర వేసుకున్న శ్రీ ఆకెళ్ళ శేషు కుమార్ శర్మ గారు ఈ సంస్థ నిర్వాహకులు. మా నేపాల్ యాత్ర మాకు మంచి అనుభూతి నిస్తుందని ఆశిస్తూ ముందుకు సాగాము. హిమాలయాలను చూడబోతున్న ఆనందం నన్ను నిదురపోనివ్వ లేదు.. సముద్ర తీరం, మంచుకొండలు ఎంత చూసినా తనివి తీరదు.. ఉదయం 5 గంటలకే లేచాము.. 7.30 కు ఎయిర్ పోర్ట్ కు బయలుదేరాము హైదరాబాద్ నుండి గోరఖ్ పూర్ 2 గంటలు ప్రయాణం

శేషు కుమార్ గారు మా ప్రయాణం లో ఏ విధమయిన ఆటంకాలు ఉండకూడదని ఏకన్యాస రుద్రాభి షేకం చేసారు.

మొత్తం మూడు బస్సులు.. గోరఖ్ పూర్ లో బాబా ఆశ్రమం చూసాము.. అక్కడ ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ ఆదిత్యనాథ్ గారు ఆశ్రమ పీఠాధిపతిగా ఉన్నారట..

ఈ రోజు ఉదయం ఆరుగంటల కల్లా రెడీ అయ్యాము.. బుద్ధుడి జన్మస్థలం లుంబినీ వైపు మా ప్రయాణం.. రెండు గంటల తరువాత లుంబినీ చేరుకున్నాము.. ఉదయం 9 గంటలకల్లా లుంబిని చేరుకున్నాము.. అక్కడ దిగగానే ఆటో రిక్షాలు, మారుతీ వాన్ లు మా కోసం రెడీగా ఉన్నాయి .. లుంబినీలో తిరగటానికి చాలా ఉంటుంది.. అందుకని ఇలా వెహికిల్స్ మాట్లాడుకోవాలి.. ఐదుగురు మనుషులకు ఒక్కరికి 100 రూపాయలు చొప్పున మాట్లాడుకుని ఎక్కాము.. బుద్ధుడి జన్మస్థలం అడుగు పెడుతూనే పవిత్ర మయిన అనుభూతి కలుగుతుంది.. బుద్ధుడు జన్మించిన స్థలంలో బంగారపు ఇటుకలతో కట్టిన గోడలు చూసాము.. భారత దేశం లో పుట్టిన బౌద్ధమతం ఇక్కడ ఇలా విలసిల్లుతోంది.. అన్నింటిలో కంబోడియా వాళ్ళు కట్టించిన బుద్ధుడి ఆలయం చాలా బాగుంది.. ఇక్కడ చాలావరకు చూశాం.. మాకు రెండు గంటలు సమయం పట్టింది.. తరువాత మా ప్రయాణం పోఖ్రా వైపు సాగింది.. మధ్యలో గజేంద్ర మోక్షం దగ్గర ఆగాము.. అక్కడ గండకీ నదిలో అందరం తలమీద నీళ్ళు చల్లుకొని, శ్రీమన్నారాయణుని దర్శనం చేసుకున్నాము.. గండకీ నది స్వచ్ఛంగా చాలా బాగుంది.. హస్తి వరదరాజస్వామి నిలువెత్తు విగ్రహం అద్భుతంగా ఉంది.. 5 గంటలకు పోఖ్రా బయలుదేరాము.. రాత్రి రెండుగంటలకు చేరాము.. పోఖ్రా చేరిన తరువాత హోటల్ వజ్రా ఇన్ లో మాకు బస ఏర్పాటు చేశారు..

ఉదయం 9.30 గంటలకు పోఖ్రా నుండి బయలుదేరాము.. ఇక్కడినుండి జుమ్ సుమ్ వెళ్ళాలి.. 177 కి.మీ. అదికూడా కచ్చా రోడ్ అందుకని ఇక్కడికి బస్సులు పోవు.. జీపులో వెళ్ళాలి.. జీపు కెపాసిటీ ఆరుగురు.. తలా ఒక జత బట్టలు తీసుకుని అందరం తరువాతి ప్రయాణం ముక్తినాథ్ వైపు సాగాము.. ఇక్కడి నుండి విమానం, హెలికాప్టరులో కూడా వెళ్ళవచ్చు.. కానీ వాతావరణం అనుకూలంగా ఉండాలి లేకపోతే అక్కడే ఆగిపోతారు.. మార్గమధ్యంలో ఎన్నో అవాంతరాలు.. రోడ్ అంతా బురద, రాళ్ళతో నిండి ఉంటుంది.. ఈ రకమయిన ప్రయాణం చూస్తుంటే ఇది మానవ మాత్రుల వలన కాదేమో అనిపించింది.. ఎటు చూసినా కొండచరియలు, జలపాతాలు.. రోడ్ అంతా మట్టి, బురద.... అప్పుడప్పుడు కొండచరియలు రోడ్ పైన పడుతుంటాయి.... ఇక్కడ నేపాల్ వాళ్ళ జీవనవిధానం చూస్తుంటే వీళ్ళు ఇంకా పాత రాతియుగం లో ఉన్నారా అనుకున్నాను.. ఒక చోట అప్రోచ్ సరిగ్గా లేక రాళ్ళతో నిండిపోయింది.. అక్కడ మా జీపు ఆగిపోయింది.. విపరీతమయిన నీటి

ప్రవాహం.. దైవం మానుష రూపేణ అన్నట్లుగా అక్కడ దగ్గరలో ఉన్న మిలిటరీ వాళ్ళు పది మంది వచ్చారు... మా జీపు బయటకు తీసి మా ప్రయాణం ముందుకు కొనసాగించటానికి సహాయం చేసారు.. అనుక్షణం మా వెనుకే ఉండి ముందుకు నడిపిస్తున్న నడిచే దైవానికి ఏమివ్వగలము.. మా డ్రైవర్ రామచంద్ర శర్మకు చాలా ఓపిక, వివేచన ఉంది... పదమూడు గంటల అవిశ్రాంత ప్రయాణం మమ్మల్ని గమ్యానికి చేర్చింది.. మార్గ మధ్యంలో ఒక చోట కబిన్ గెస్ట్ హౌస్ & రెస్టారెంట్ లో అందరం కాఫీ త్రాగాము. చుట్టూ కొండలు మధ్యలో అలా ప్రకృతి ఒడిలో కాఫీ సేవించటం ఒక తీయని అనుభూతి... మా ప్రయాణం మళ్ళీ ముందుకు సాగింది.. రాత్రి పది గంటలకు జుమ్సుమ్ చేరాము... మాకు హోటల్ మార్ఫా, జుమ్సుమ్ లో పదిమందికి కలిపి ఒక రూము ఇచ్చారు.. హోటల్ చాలా బాగుంది.. వెళ్ళగానే అందరికీ రోటీ, అన్నం, దాల్, కర్రీ ఇచ్చారు.. ఒక ప్లేటు 300/ రూపాయలు అని తెలిసింది.. రాత్రి పడుకున్నది 12 గంటలకు మళ్ళీ వెంటనే తెల్లవారుజామున 3 గంటకు లేచాము.. అక్కడి నుండి ముక్తి నాథ్ 25 కి.మీ.. జీపులు 23 కి.మీ. వరకు వెళ్తాయి.. అక్కడినుండి గుర్రం కానీ డోలీ మీద కాని వెళ్ళాలి.. మేము గుర్రం మాట్లాడుకున్నాము.. గుర్రానికి 300 రూపాయిలు.. తరువాత కాలినడక మరియు మెట్ల మీద వెళ్ళాలి.. కొంకర్లు తిరిగే చలిలో ఈ ప్రయాణం చేసిన తరువాత 108 ధారలలో స్నానం చేయాలి.. ఇక్కడ స్నానం చేస్తే 108 విష్ణు దేవాలయాలను సందర్శించిన పుణ్యం వస్తుంది.. అక్కడ చేసిన తరువాత గాలిలో తేలిపోతున్నట్టు అవుతుంది.. నార్మల్ అవటానికి నాకు రెండుగంటలు పట్టింది.. పాదాలలో స్పర్శ పోయినట్లు అనిపించింది.. కురుక్షేత్ర యుద్ధానంతరం పాండవులు బ్రహ్మ హత్యా దోషం పోగొట్టుకోవడానికి శివుని దర్శనం కోసం కేదార్నాథ్ అడవుల్లోకి వెళతారు.. వీళ్ళను కలవటం ఇష్టం లేక వృషభ రూపంలో ఉంటాడు.. అది కనుక్కున్న భీముడు తోక పట్టుకుంటాడు.. శివుడు తప్పించుకునే ప్రయత్నంలో అది రెండు భాగాలుగా మారి తల భాగం పశుపతి నాథ్ లో, వెనుక భాగం కేదార్నాథ్ లో వెలిసిందట.. రెండు భాగాలయిన శివుడికి విష్ణుమూర్తి ప్రాణ ప్రతిష్ట చేసాడట .. శివుడికి ముక్తి ప్రసాదించాడు కాబట్టి ముక్తినాథుడు అయ్యాడు.. యోగముద్రలో ఉన్న ముక్తినాథుని దర్శించుకున్నాము.. ఇక్కడ ఒక్క చోటనే విష్ణుమూర్తి కూర్చుని ఉంటాడు.. చిన్న గుడి.. అర్చకునిగా ఒక నేపాల్ మహిళ ఉన్నది.. నేను మూడు సార్లు దర్శనం చేసుకున్నాను.. ప్రశాంతమయిన వాతావరణం, చుట్టూ మంచుకొండలు.. అక్కడికి వెళ్ళటం కష్టమయినా ఆ ప్రకృతి అన్నీ మరపింప చేస్తుంది.. వచ్చేటప్పుడు నడుచుకుంటూ వచ్చాము.. మా జీపు రెడీగా ఉంది, ఉదయం పది గంటలకు ముక్తి నాథ్ నుండి బయలుదేరాము... ఇక హోటల్ కు వెళ్ళే పని లేకుండా ముందే ఖాళీ చేసాము.. అక్కడ ఆపిల్ చెట్లు కాయలతో నిండుగా ఉంటాయి.. మార్గమధ్యంలో తినటానికి కొన్ని తీసుకున్నాము.. నేపాల్ కరెన్సీ 100 రూపాయలు మన 70 రూపాయలకు సమానం

పోక్రా సైట్ సీయింగ్ లో ముందుగా ముక్తేశ్వర్ మందిర్ కి వెళ్ళాము.. ఇక్కడ గుహలో శివుడు దాక్కున్నాడని చెప్పారు.. ఆ మెట్లన్నీ దిగి వెళ్ళాము.. అక్కడ తాళం వేసి ఉంది.. బయట నుండే దండం పెట్టుకుని మెట్లన్నీ ఎక్కాము.. అక్కడినుండి వింధ్య వాసినీ మందిర్ కు వెళ్ళాము.. ఇక్కడ లిఫ్టులో వెళ్ళాలి .. టికెట్ 60/- రూపాయలు.. సీనియర్ సిటిజన్స్ కు టికెట్ లేదు .. ఇది బాగుంది కానీ ఏజ్ ప్రూఫ్ చూపించాలి.. కొండ మీద వెలిసిన అమ్మవారు, చుట్టూ కొండలు మనోహరమయిన దృశ్యం.. చాలా బాగుంటుంది.. తరువాత దేవీ ఫాల్ జలపాతం చూడటానికి వెళ్ళాము .. మేము చూసిన ఎన్నో జలపాతాలకు దగ్గరగా ఉంది.. ఎంతయినా హిమాలయాల దగ్గర కదా, ఆ ఆనందమే వేరు.. మళ్ళీ ప్రయాణం మొదలయింది .. మధ్యలో మూడు గంటలకు మొగిలిన్ దగ్గర ఒక హోటల్ దగ్గర బస్ లు ఆపారు .. నాలుగు గంటలకు మా ప్రయాణం మళ్ళీ మొదలయింది.. రాత్రి పది గంటలకు ఖాట్మండు చేరుకున్నాము.. మాకు హోటల్ టెంపుల్ ఇన్ లో రూమ్ ఇచ్చారు..

ఈరోజు ఉదయమే ఆరుగంటల కల్లా తయారయ్యాము.. పశుపతినాథ్ అభిషేకం గురించి ముందుగానే అనుకున్నట్లు గా 7 గంటలకల్లా తయారయ్యాము.. సంకల్పం బయట చెప్పించి దర్శనానికి తీసుకెళతారు.. అక్కడ ఉన్న పండిట్లు మరియు శేషు కుమార్ గారి బృందం విడి విడిగా నమకం చమకం చదివారు.. అందరికీ గోత్రనామాల తో సంకల్పం చేయించారు.. పశుపతినాథ్ ఆలయం చాలా బాగుంది.. చుట్టూ ఎంతో పరిశుభ్రంగా, కొండల మధ్యలో అలా వేదం చదువుతుంటే మనసు పులకరించి పోయింది.. స్వామి దర్శనం నాలుగువైపులా తిరిగి చేసుకున్నాము.. ఇక్కడ ఒక్కచోటనే శివునికి ఒక రూపం కనిపిస్తుంది.. ద్వాదశ జ్యోతిర్లింగాలు దర్శించుకున్న తరువాత పశుపతినాథ్ దర్శనం అయితేనే సంపూర్ణం అయినట్లు అని ఇక్కడ చెప్పారు.. కేదార్నాథ్ లో వెనుకభాగం ఇక్కడ శిరస్సు భాగం ఉన్నట్లుగా చెప్పారు.. అక్కడి నుండి పక్కనే ఉన్న భాగమతి నది దగ్గరకు వెళ్ళాము. అక్కడి నుండి వస్తుంటే దోవలో ఒక పెద్ద గోలి ఆకారంలో ఒక రాయి.. దానితో భీముడు గోలి ఆడుకున్నాడట.. అక్కడ అందరూ దానిని తిప్పుతున్నారు.. ఇక్కడ అంతా స్థల మహత్యం ..అక్కడకు వెళ్ళటమే ఒక వరం అనిపించింది నాకు.. అక్కడే ఉన్న శంకరాచార్య మందిరం నలుగురు శిష్యులతో ఉన్నది, దర్శించుకున్నాము.. అభిషేకము అయ్యేసరికి మధ్యాహ్నం 1.30 అయింది.. అక్కడ దగ్గరలో ఉన్న షాపులో అందరం రుద్రాక్షలు కొనుక్కున్నాము.. మేము వెళ్ళే సరికి భోజనాలు జరుగుతున్నాయి.. ఒక గంట రిలాక్స్ అయిన తరువాత సైట్ సీయింగ్ ఉంటుందని శేషు కుమార్ గారు చెప్పారు.. సైట్ సీయింగ్ లో ముందుగా భాలేశ్వర్ నాథ్ మహదేవ్ టెంపుల్ ప్రపంచంలోనే ఎత్తయిన శివుని విగ్రహం, 143 అడుగులు ఉంది.. తరువాత కేదరనాథుడి శిరస్సు భాగం పడిన చోటుకు వెళ్ళాము.. బోలేశ్వర్ మహాదేవుని దర్శనం చేసుకున్నాము.. తరువాత శక్తి పీఠాల్లో ఒకటైన గుహ్యేశ్వరీ మాత దర్శనం చేసుకున్నాము.. అక్కడినుండి జల నారాయణుడిని దర్శించాము.. 1300 సంవత్సరాల చరిత్ర ఉన్న ఆలయమిది... ఇక్కడ స్వామి వారు శేష తల్పం పై నీటిలో యోగనిద్రలో ఉంటారు.. చాలా చిత్రంగా, అద్భుతంగా ఉంటుంది..

ఈ రోజు ఉదయం 4 గంటలకే లేచాము.. 8 గంటలకల్లా మా ప్రయాణం మనోకామ్నా వైపు సాగింది.. అంతా ఘాట్ రోడ్.. ఉన్నది 100 కి .మీ. అయినా ఎక్కువ సమయం తీసుకుంది.. ఘాట్ రోడ్ అయినా పచ్చని చెట్లు పెద్ద కొండలు ప్రకృతి ఒడిలో పరవశించినట్లుగా అనిపించింది.. హిమాలయాల అందం అనుభవిస్తూ మధ్యాహ్నం ఒంటిగంటకు మనో కామ్నా చేరాము.. ఇక్కడ గండోలా ( రోప్ వే ) లో వెళ్ళాలి.. ఒక్క టికెట్ 525/ రూపాయలు.. నాకు గండోలా అంటే చాలా ఇష్టం.. ఆకాశానికి, భూమి కి మధ్యలో అలా ప్రయాణం చేయటం ఒక గొప్ప అనుభూతి.. పదిహేను నిమిషాల ప్రయాణం తరువాత చేరుకున్నాము.. అక్కడ 150 మెట్లు ఉంటాయి.. అమ్మ వారి ఆకారం ఏమీ ఉండదు .. ఒక పిండం లాగా ఉంటుంది.. ఇక్కడ అమ్మవారికి చెప్పుకుంటే కోరికలు తీరతాయట.. శక్తి పీఠాల్లో ఒకటి అని చెప్పారు.. అంత ఎత్తున ఉన్న కొండమీద జనం ఎలా ఉంటున్నారా అనిపించింది.. అక్కడికి వెళ్ళటానికి రోప్ వే ఒక్కటే మార్గం లేదా కాలి నడకన వెళ్ళాలి.. అంతా అమ్మ వారి మహత్యం.. గండకీ నది ఒడ్డున భోజనాలు పెట్టారు.. 4.30 కు బయలు దేరాము.. ఘాట్ రోడ్ చాలా నెమ్మదిగా వెళ్ళాలి.. రాత్రి 1.30 కు జనకపురి చేరుకున్నాము.. ఇక్కడ మాకు మర్వాడీ సేవాసమితి లో రూమ్స్ ఇచ్చారు.. మర్నాడు ఉదయం 8 గంటలకల్లా తయారయ్యాము.. అక్కడ మార్వాడీ సేవా సమితి ప్రాంగణంలో ఉన్న రాధా కృష్ణుల దర్శనం చేసుకున్నాము.. అక్కడి నుండి ఆటోలో, ఆటోకి 500/ చొప్పున మొత్తం ఐదు గుళ్ళు చూపించి మళ్ళీ మమ్మల్ని సేవాసమితి దగ్గర దింపేట్టుగా మాట్లాడుకుని ఒక బ్యాటరీ ఆటో ఎక్కాము.. ముందుగా పురుషోత్తమ్ దాస్ మందిర్, భూత్ మహదేవ్ మందిర్, శివదేవ్ మందిర్, జనకరాజ్ పరివార్ మందిర్, జనక్ రాజ్ కులదేవతా మందిర్, గౌరీమాతా మందిర్, జానకీ మాత మెయిన్ మందిర్, వివాహ మందిర్, లక్ష్మన్ మందిర్ దర్శించుకున్నాము.. ఈ పవిత్రమయిన నేలలో అమ్మ వారు ఉద్భవించిన స్థలం

చూడగానే మాకు ఎంతో అదృష్టంగా అనిపించింది.. తైలవర్ణ చిత్రాల్లో పొందు పరచిన విధానం చాలా బాగుంది.. వివాహ మంటపంలో సీతా మాత వివాహం జరిగిన ప్రదేశం లో అడుగిడిన మాకు తెలియకుండా మనసు పరవశించింది.. ఈ ప్రదేశం దర్శించిన వారికి వివాహం త్వరగా అవుతుందని చెప్పారు.. వివాహ మంటపానికి నాలుగు వైపులా గుళ్ళు కట్టారు.. సీతా రాములు, ఊర్మిళ లక్ష్మణులు, మాండవి భరతులు, శ్రుతకీర్తి శతృఘ్నులు.. అన్నదమ్ముల ఆదర్శమయిన, ఆలుమగల అన్యోన్యత లకు ప్రతీకలా ఉన్నాయి.. రాములవారి చేతిలో విరిగిన ధనుస్సు ఒక ముక్క భూమిలోకి, ఒకటి ఆకాశంలోకి, ఒకటి అక్కడినుండి 16 కి.మీ. దూరంలో పడిందని చెప్పారు.. మేము 12 గంటలకు సేవాసమితికి వచ్చాము.. మద్యాహ్నం 2.30 కు మా ప్రయాణం పాట్నా వైపు సాగింది.. ఇండియా బార్డర్ భీరమ్ మోడ్ దగ్గరికి రాగానే అందరూ "మేరా భారత్ మహాన్" అంటూ జయ జయ ద్వానాలు చేసారు.. అక్కడ బార్డర్ సెక్యూరిటీ మా అందరి ఆధార్ కార్డులు పరిశీలించి మాకు పర్మిషన్ ఇచ్చారు.. ఇండియాలో అడుగిడిన మాకు ఏదో తెలియని ఆనందం.. "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరియసి" అని అందుకే అన్నారేమో.. పాట్నాలో మాకు హోటల్ లావిష్ లో రూమ్ ఇచ్చారు..

మరు రోజు ఉదయమే పాట్నా నుండి బయలుదేరాము. పాట్నా నుండి గోరఖ్ పూర్ వెళ్ళే దారిలో చూడవలసిన ప్రదేశం ఇంకొకటి ఉంది.. అది మన భారతీయులకు గజేంద్ర మోక్షం జరిగిన ప్రదేశము.. ఇక్కడ గండకీ నది గంగానది లో కలుస్తుందని, ఇది పవిత్రమైన త్రివేణి సంగమం అందుకుని సంకల్పం చెప్పుకుని స్నానం చేయాలని చెప్పారు. అందుకు తగ్గట్లుగా ఒక జత బట్టలు దగ్గర పెట్టుకోమని శర్మగారు చెప్పారు. సరిగా 5 గంటలకు మెలకువ వచ్చేసింది. ఈ వారం రోజుల్లో మా శరీరానికి ఒక క్రమశిక్షణ అలవాటు అయినట్లుగా అనిపించింది. పాట్నాకు గుడ్ బై చెప్పి బస్ ఎక్కాము.. 12 గంటలవరకు గజేంద్ర మోక్షం చేరాము... బీహారులో వరదలకారణంగా నదీ తీరానికి పోవడం కష్టమని చెప్పారు... అంత దూరం వచ్చి నదీ తీరానికి వెళ్ళలేకపోయామే అనే బాధ మా అందర్ని కొంచెం అసంతృప్తికి గురి చేసింది... కానీ ఏం చేస్తాం, మన చేతిలో లేదుగా... బోజనాలు అయిన తర్వాత అక్కడ మామిడి తోటలో ఉన్న ఊయల చూడగానే మనసు గతంలోకి పరుగెత్తింది... మేమంతా కాసేపు ఊయల ఊగి ఫోటోలు తీసుకున్నాము... మా యాత్ర విజయవంతం అయినందుకు అందరం ఆనందంగా అనుభవాలు పంచుకున్నాము.. పాట్నా వెళుతుంటే మధ్యలో ఒక చోట ట్రాఫిక్ జామ్ అయింది.. ఎవరో హోమ్ గార్డ్ సైకిల్ మీద వస్తుంటే స్కార్పియో వాడు కొట్టేసి వెళ్ళి పోయాడు.. ఆ గార్డ్ చనిపోయాడు.. కంపెన్సేషన్ ఇవ్వాలని ఆ ఊరి జనం రోడ్ కు అడ్డంగా కూర్చున్నారు... ట్రాఫిక్ ఎంతదూరం నుండి జామ్ అయిందో తెలియదు.. ఎప్పుడు క్లియర్ అవుతుందో అసలే తెలియదు.. చివరికి మేజిస్ట్రేట్ వచ్చిన తరువాత ఏదో మాట్లాడుకుని అప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేసారు.. మరుసటి రోజు ప్రయాణం... రాత్రి 2 గంటలకు గోరఖ్ పూర్ చేరాము.. మాకు హోటల్ బాబినో లో రూమ్స్ ఇచ్చారు... రఘు, సాయి, సతీష్ , అరుణ, ఫణి, నారాయణ తదితరులు ఎంతో వినయంగా ఇచ్చిన సర్వీస్ ఎప్పటికీ మర్చిపోలేము... Customer is our God.. అని మేము ఎప్పుడూ బ్యాంకులో పాటించేవాళ్ళం.. నాకు అది గుర్తుకు వచ్చింది.. శేషు కుమార్ గారు ఆయన టీమ్ ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ నడిపించిన మా నేపాల్ యాత్ర సదా మాకు స్మరణీయం..

మేము లేచేసరికి 8 గంటలు అయినది.. శేషు కుమార్ గారు మిగిలిన 50 మంది యాత్రీకులు రైల్వేస్టేషన్ కు వెళ్ళి పోయారు .. మాకు 12 గంటలకు చెక్ అవుట్.. అందుకని అందరినీ 12 గంటలకు ఎయిర్ పోర్ట్ లో దింపేట్లుగా మాకు బస్సులు ఏర్పాటు చేసారు .. కనక, గీతా ప్రెస్ కు వెళదామని అన్నది.. మనసులోని కోరిక తను చెప్పగానే సరే అని తయారయ్యాము. అందరం రెండు ఆటోల్లో గీతా ప్రెస్ కు వెళ్ళాము.. చాలా బాగుంది.. ఎన్ని పుస్తకాలో.. ఎన్నో కొనాలి అనిపించింది.. భగవద్గీత, పిల్లలకి

పుస్తకాలు కొన్నాను.. ఒక గ్రామ ఫోన్ రికార్డు లాంటి దానిమీద మొత్తం భగవద్గీత చేతితో రాసారు.. అది భూత అద్దంలో చూస్తూ చదవాలి.. చాలా గొప్పగా అనిపించింది.. అప్పట్లో గీతా ప్రెస్ మూసేస్తున్నారని వాట్సాప్ లో మెసేజెస్ వచ్చేవి.. కాని అదంతా నిజం కాదని తెలిసింది.. లోపల ఫోటోస్ తీసుకోనివ్వలేదు.. భగవద్గీత అంటే గీతా ప్రెస్ మాత్రమే గుర్తుకు వస్తుంది.. అది చూసిన నాకు పెలకట్ట లేని ఆనందం కలిగించింది.. తిరిగి రాగానే రూమ్ ఖాళీ చేసి అందరం మళ్ళీ ఒక చోట కూర్చున్నాము.. లగేజి అంతా బస్ లో పెట్టారు.. ఆనందం, అలసట కలగలిపిన అనుభూతితో అందరం బస్ ఎక్కాము.. 45 మందిమి ఉన్నాము ... మొదటి రోజు అందరూ ఎవరికి వారు ఒక పరిధిలో ఉన్నారు.. కాని ఈ రోజు అందరం మళ్ళీ ఇంకో యాత్ర కావాలని కోరుకుంటూ ఎయిర్ పోర్ట్ వైపు పయనించాము... ఇలా అందరితో కలిసిపోతూ, అన్నీ మర్చిపోతూ, ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని విజయ వంతమయిన మా యాత్ర మాకు నూతన ఉత్సాహం ఇచ్చింది.. ఎయిర్ పోర్ట్ చేరిన తరువాత మా లగేజి అంతా చెకిన్ చేసాము .. ఎయిర్ పోర్ట్ చాలా చిన్నగా ఉంది.. అది డిఫెన్స్ వారి ఎయిర్ పోర్ట్. హైదరాబాద్ రాగానే అందరం మళ్ళీ లగేజి తీసుకుని వీడ్కోలు చెప్పుకుని బయటకు వచ్చాము.








❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

# అర్థ-నారి

శ్రీ ఆలూరి పార్థసారథి, చెన్నై

'ఈరోజు ఎలాగైనా సమయం సందర్భం చూసుకుని సాహసం చెయ్యాలి. ఆర్థిక సహాయం కోసం విక్రమ్‌నే అడగాలి. లేకపోతే తన కల సాకారం అయేట్టు లేదు. ఇప్పట్లో ఇల్లు కొనడం జరిగేట్టు లేదు ...' అని అనుకుంటున్నాడు కాళి.

ఇంతలోనే, 'కాళీ కాళీ' అని బెడ్‌రూమ్‌లోంచి అపరకాళిలా అరచినట్టు వినిపించిన అర్థనారి చండి పిలుపుకి సహజంగానే ఉలిక్కిపడ్డాడు. హాల్లోంచి బెడ్‌రూమ్ వైపు పరుగెత్తాడు. ఏదో అర్థం అంటే డబ్బు సమస్యే ముంచుకొచ్చినట్టుంది అని గాభరాపడ్డాడు కాళి. గదిలోకెళ్ళి అపరాధిలా నిలబడ్డాడు.

కాళీని చూస్తూనే చండి, విసుగ్గా 'ఎప్పటికప్పుడు ఇంట్లో అవసరాలకి తగ్గట్టు డబ్బులుంచాలని ఎన్నిసార్లు చెప్పాలి నీకు? నీ పేరుకి తగ్గట్టు ఇంట్లో అంతా ఖాళీ! అవతల నాకాఫీసుకి టైమ్ అయిపోతోంది. సాయంత్రానికల్లా మా అమ్మావాళ్ళూ వస్తున్నారు. వాళ్ళని బయటకి తీసుకెళ్ళాలి. బోల్డన్ని ఖర్చులుంటాయని నీకు తెలుసు. నువ్వు కూడా విక్రమ్‌తో ఇల్లు చూడ్డానికి వెళ్తానన్నావు. పైగా అమ్మా వాళ్ళు వచ్చేలోగా ఇంటికి రానన్నావు. నువ్వొచ్చేంత వరకు చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఎలా?' అని విరుచుకుపడింది.

'అలా అరవకపోతే, ఆమాత్రం అవసరానికి తగ్గ కాసులు నీ ఎకౌంట్లోంచి తియ్యొచ్చుగా!' అని కాళీ నోటి చివరవరకు వచ్చింది. అదృష్టంకొద్దీ అంతకుముందు తిన్న మొట్టికాయలు గుర్తొచ్చి తమాయించుకున్నాడు. నాలుక జారకుండా వెనక్కి మడిచేశాడు. గొంతువరకు వచ్చిన గరళాన్ని కక్కకుండా గుటుక్కున మింగేశాడు.

వినయ విధేయ రాముడిలా, 'ఇదుగో ATM కే వెళ్తున్నా. ఒకక్షణంలో వచ్చేస్తా. తెచ్చేస్తా!' అని సవినమ్రంగా చెప్పాడు. స్వామి కార్యం కోసం తత్పరత చూపే హనుమంతుళ్ళా ఒక్క అంగలో బయటకు ఉరికాడు కాళీ.

రొప్పుతూ ఇంట్లోకడుగుపెట్టాడు కాళి. అపరకాళి ప్రత్యక్షం! 'మళ్ళీ ఏమైందా!' అని ఆశ్చర్యపోదామనుకునేసరికి, సెంటర్ టేబుల్ పై బొత్తిగా పెట్టివుంచిన ఇస్త్రీ బట్టలు వెక్కిరించాయి.

వాతావరణాన్ని తేలికపరుద్దామని, 'చాకలికి రూకలిచ్చేశావా?' అని అడగబోయాడు. అలవాటు ప్రకారం నాలుక మడతపెట్టేశాడు. అసంకల్పితంగా జేబులోంచి పర్సు తీశాడు. అర్థనారికి అర్థం కనిపించింది.

ఛటాలున వాలెట్ లాక్కొని కొన్ని నోట్లు తీసి హ్యాండ్‌బ్యాగ్‌లో కుక్కుకుంది.సరసర బయటకు దారి తీయబోతూ కొరకొరచూసింది కాళి వైపు. 'చాకలాడు, పై ఫ్లోర్ ఫ్లాట్స్‌లో బట్టలు ఇచ్చి కాసుల కోసం తిరిగొస్తానన్నాడు. సొమ్ములివ్వం గాని, సోకులు మాత్రం కావాలి!' అంది ఈసడింపుగా. ఆవెంటనే తలుపు ధడేల్‌మంది. చండి మాయమయింది.

కాళీ కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళి టేబుల్ సొరుగులో, అల్మిరా లాకర్లో, కిచెన్‌లో, చండికి అందుబాటులో ఉండేలా అన్ని చోట్లా కొంత నగదు పెట్టాడు. చివరకి హాల్లోకొచ్చాడు. రెడీగా గ్యాస్ సిలిండర్‌వాడికివ్వటానికి, కొంత పైకం, షోకేస్‌లో కనిపించేలా ఉంచాడు. చిక్కి శల్యమైన తన పర్సుని తిరిగి జేబులో భద్రంగా పెట్టుకున్నాడు. 'ఇలా ఊటబావిలోంచి ఊరే నీరంతా ఎప్పటికప్పుడు తోడేస్తుంటే, ఇల్లు గుల్లే నా కల కల్లే! లాభం లేదు, ఏదోవొకటి వేగం చెయ్యాలి. ఎలాగైనా ఒక చిన్న ఫ్లాట్ అయినా సరే, సొంతం చేసుకోవాలి.' అనుకున్నాడు.

ఈలోగా కాలింగ్ బెల్ మోగింది. చాకలే అయుంటాడని, తలుపు తీస్తూనే 'ఎంత?' అన్నాడు.

ఎదురుగా బడికెళ్ళాల్సిన వయసు కుర్రాడు ప్రశ్నార్థకంగా కనిపించాడు. వాడి చేతిలో బ్యాస్ చేసిన పోలిథిస్ కవర్లో వేసిన కూరగాయలు, పాల ప్యాకెట్లు ఉన్నాయి. కాళీ ప్రశ్నకు జవాబుగా చిన్న స్లిప్పు ఇచ్చాడా బాల కార్మికుడు. 'అమ్మగారు కొన్నారు. మీరింట్లోనేవున్నారూ, మీరిస్తారు పైసల్ అని చెప్పారు.' అన్నాడు.

కాళీ, 'హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న ధనం మూట తియ్యొచ్చుగా తియ్యదు.' అనబోయి తమాయించుకున్నాడు. 'ఉరుము ఉరిమి మంగలం మీద పడినట్టు, మధ్యలో వీడిమీద ఎందుకు?' అనుకుని యథాప్రకారం నోరు కుట్టేసుకున్నాడు.

మారు మాటాడకుండా, పర్సులోంచి తీసి 'ఈకాష్ ప్రకాష్‌కి. ఈ ఐదు రూపాయలు నీకు!' అన్నాడు కాళి. కుర్రవాడు ఏదో పెన్నిధి దొరికినట్టు అమాంతం అందుకున్నాడు. కాళీ చేతికి ఆ నిషిద్ధ కవర్ అందించి, ఎగురుకుంటూ లిఫ్ట్ వైపు పరుగులు తీశాడు. ఈలోగా లిఫ్ట్ ఆగింది. చాకలొస్తున్నాడేమో అని వేచి చూశాడు కాళి. వీపు మీద పెద్ద మూటలాంటి నీలం బ్యాగు వేసుకుని వస్తూ కనిపించాడు, కొరియర్ వాడు. దగ్గరకు రాగానే, 'కొరియరా?' అని అప్పనంగా వస్తున్న బంగీని ఆనందంగా అందుకోబోయాడు కాళి.

'అవున్సార్!' అని పార్సెల్ అందిస్తూ 'క్యాషా? కార్డా?' అని బాంబు  పేల్చాడు వాడు.

'ఎంత?' అన్నాడు నిరుత్సాహంగా ప్యాకెట్టుకి అంటించిన బిల్ చూస్తూ. అవేవో లేడీస్‌కి సంబంధించినవి.

చెప్పాడవతలి వాడు. అనుమానంగా కాళీని ఎగాదిగా పైకీ కిందికీ చూసి 'ఆడవాళ్ళ సామాన్లు ఇతనికెందుకబ్బా!' అన్న మొహం పెట్టి, అడిగాడు 'కాళీవేనా?'

'ఆఁ! ఖాళీవే!' అన్నాడు తన పర్సులోని క్యాష్‌కి అన్వయించుకుంటూ. నీరసంగా క్రెడిట్ కార్డ్ తీసి అందించాడు.  'అమ్మగారు పెట్టే ఖర్చులన్నిటికీ అయ్యగారే ఇవ్వాలి. సొమ్మొకడిది సోకొకడిది!' అనబోయాడు. నోరు జారకుండా నియంత్రించుకున్నాడు.

కొరియర్ వాడటు వెళ్ళగానే చాకలివాడిటు వచ్చాడు.

'ఎంత?' అనడిగాడు కాళి జావ కారిపోతూ. మనసులోనే, 'కొద్దిరోజులు పోతే వీడు కూడా నాలాటి వాళ్ళ కోసం స్వైపింగ్ మషిస్ పట్టుకుని తిరుగుతాడో ఏంటో!' అనుకున్నాడు.

కాళీ మనసు కనిపెట్టినట్టు చాకలి, 'క్యాష్ లేకపోతే, పేటీయం కాని భీం కాని చెయ్యండి. లేదా ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేసినా ఫరవాలేదు! నిన్ననే అమ్మగారికి నా ఎకౌంట్ డీటైల్స్ ఇచ్చాను.' అన్నాడు.

కాళీ నోట మాట రాలేదు! చేత రొక్కం వచ్చింది.

విక్రమ్ కోసం ఎదురుచూస్తూ సోఫాలో కూలబడ్డాడు కాళీ. కాలు మీద కాలు వేసుకున్నాడు. అలా కాలు మీద కాలు వేసుకున్నప్పుడల్లా కాళీకి తన పెళ్ళయిన కొత్తల్లో చండి చెప్పిన మాటలు చెవుల్లో రింగుమంటాయి. ఇప్పుడూ రింగుమన్నాయి.

"గృహస్థుగా ఇంటికి సంబంధించిన అన్ని అవసరాలు, వ్యవహారాలూ చూసుకోవాల్సిన బాధ్యత నీదే. తగినంత సంపాదించడం నీ ధర్మం! అన్ని విషయాల్లోనూ నీకు సహకరించడం, నీకొచ్చేదాంట్లో సరిపెట్టుకోవడం గృహిణిగా నాధర్మం! అంతేకాని, ధనం ఆర్జించడం కాదు. నా ధర్మాన్ని నేను నిర్వహిస్తాను. అర్థాంగిని సగభాగాన్ని కదా అని నానుండి అర్థం ఐ మీన్ ఫైనాన్స్ మాత్రం ఆశించకు. పొత్తం విత్తం పరహస్తం గతం గతః అన్నారు. అర్థమయిందా మహానుభావా! నా సంపాదననుండి దమ్మిడీ ఆశించొద్దు, ఇవ్వను. నా ఆర్జన మీద దర్జా వెలగబెట్టడానికి వీల్లేదు. అలాటి ప్లాన్లేం వెయ్యకు. చెల్లవు! నేనసలు ఉద్యోగమే చెయ్యట్లేదనుకో. అలా అయితేనే మా అమ్మానాన్నల్లా వృద్ధాప్యంలో నిశ్చింతగా నిర్వ్యాచీగా బతగ్గలం. దానివల్లే వాళ్లు ఈరోజు ఇంత ప్రశాంతంగా ఏ చీకు చింత లేకుండా హాయిగా ఆనందంగా కాలు మీద కాలు వేసుకుని కూచోగలుగుతున్నారు."

అంతే! తుళ్ళిపడ్డాడు. కాలు మీద కాలు షాక్ కొట్టినట్టు తీసేశాడు. అదీ ఎప్పుడూ జరిగేదే.

కాలు కిందకి దించగానే కాలింగ్ బెల్ మోగింది. ఎదురుగా కొలీగ్ విక్రమ్! "అరె, మీ బెటర్ హాఫ్ ఏరీ? ఆమె రారా ఇళ్ళ వేటకి?" అని ప్రశ్నించాడు కాళీ.

కూర్చుంటూ విక్రమ్ జవాబిచ్చాడు – "బెటర్ – ఆఫ్ అనే, ఐ మీన్ దూరంగా ఉంటేనే మంచిదని బెటర్-హాఫ్‌ని తీసుకురాలేదు. అలా తీసుకువెళ్ళి తీసుకువెళ్ళే, ఇల్లు ఫైనల్ చెయ్యడం ఈజన్మకి కుదరదని జ్ఞానోదయం అయింది. ఇక్కడకొచ్చే ముందే ఆమెకి స్పష్టం చేశా. ఆవిడ కోరుకునేలాటి ప్రదేశంలో ఇల్లు కొనాలంటే కనీసం మూడు కోట్లు ఉండాలి అన్నా. ఆమె, 'ఏంటి? వేసుకునేవే?' అని వెటకారం చేసింది. నేను ఏడవలేక, 'కాదు. దోచుకునేవి! అయితే అది కుదిరే పని కాదు.' అని దులుపుకుని వచ్చేశా.

అయినా ఇన్‌కంటాక్స్ డిడక్షన్, అద్దె భారం తగ్గాలంటే ఇల్లు కొనడమే ఉత్తమం అని ఈ వేటలో పడ్డాం గాని, లేకపోతే నాలాటి సెలజీతగాళ్ళకి సొంతిల్లు కొనాలనే కోరికే కలిగేది కాదు. అది మా అర్ధనారికి అర్థం కాదు.

అయితే మన అదృష్టంకొద్దీ ఇప్పుడు ఇన్నాళ్టికి నాకు తెలిసిన బిల్డర్ ఒకడు, సిటీకి దూరంగా మన బడ్జెట్-లో, ప్రశాంతమైన వాతావరణంలో ఒక కోలనీ గురించి చెప్పాడు. 'గుడి, బడి, పార్కు, లైబ్రరీ, జిమ్, స్విమ్మింగ్ పూల్, నాలుగు ఆటస్థలాలు, వాకింగ్ ట్రాక్స్, డైలీ నీడ్స్, అన్నీ ఉన్నాయి.' అన్నాడు. పద చూసొద్దాం." అని కాళీని తొందరపెట్టాడు.

కాళీ చేసేదేం లేక సరే సమయం చూసుకుని కారులోనే అడగొచ్చులే అని విక్రమ్‌తో ఇళ్ళ వేటకి బయల్దేరాడు.

తీరా కారు నడుపుతూ విక్రమ్ అంతవరకు సిటీలో చూసిన ఫ్లాట్లు, ఫ్లాట్ల ఖరీదుల గురించి తాము చూడబోయే ఇళ్ల గురించి ఎనాలిసిస్ చెప్తుంటే, కాళీకి తన గోడు చెప్పుకోవటానికి కుదరలేదు. అలా చాలాసేపు ప్రయాణం చేశాక, మహానగరానికి దూరంగా ఒక గేటెడ్ కమ్యూనిటీలో కారు ఆపాడు విక్రమ్.

కాళీ ఆశ్చర్యపోతూ, 'ఈ 14 అంతస్తుల బిల్డింగుల కాంప్లెక్స్‌లో ఫ్లాటా! అదీ సెకండ్‌హ్యాండా! ఎంత హౌసింగ్‌లోన్ ఫెసిలిటీ ఉంటే మాత్రం!' జీర్ణించుకోలేకపోయాడు. కానీ మనసులోనే లెక్కలు కట్టాడు. ఇదే అయితే, విక్రమ్ తమ ఇద్దరి ఫ్లాట్లకి సరిపడా డిపాజిట్ సులువుగా చేసెయ్యగలడు అని నిబ్బరపడ్డాడు. కానీ చిన్న అనుమానం వచ్చింది. బయటపెట్టాడు. 'విక్రమ్, ఇంత దూరంగా ఈ కోలనీలో ఫ్లాట్‌కి మీ ఆవిడ ఒప్పుకుంటుందా!' అడిగాడు అపనమ్మకంగా.

విక్రమ్ కాళీతో, "మన ఇష్టప్రకారమే జరుగుతాయా అన్నీ? ఎంతైనా, తాహతుకి మించి పరుగెత్తలేం కదా కాళీ! ఉన్నదాంట్లో సర్దుకుపోవాలి. అది మీ ఆవిడలాగ మా ఆవిడకి అర్థం కాదు. ఆమె ధోరణి ఎప్పటికీ మారదు. అదే చిక్కు. నీకింకా మా అర్ధనారి సంగతి పూర్తిగా తెలిసినట్టు లేదు. ఆవిడ మాటల్లోనే చెప్తాను విను –

'పీనాసి వాళ్ళలా కక్కుర్తిగా బతకేకంటే, ఉన్నప్పుడు హాయిగా ఎంజాయ్ చెయ్. ఈరోజున్న రూపాయి విలువ, మనం ఖర్చు చేద్దామనుకునే వేళకి పైసా చెయ్యదు. ఈ ఆనందం తృప్తి, తరవాత పొందాలంటే, దీనికి ఎన్నోరెట్లు వెచ్చించాల్సి ఉంటుంది. వెచ్చించినా, అప్పుడు ఈ సమయం సందర్భం వయసు అవకాశం ఏవీ ఇలాగ ఉండవ్. వయసు ఉడిగిన తర్వాత ఏం జుర్రుకుంటాం మనం? ఏం చేద్దామన్నా ఎక్కడలేని నిస్సత్తువ, ఏం చూద్దామన్నా నిర్వికారం. ఆవేశంతో మొదలు ఆయాసంతో మిగులు. పడక్కుర్చీలో ప్రపంచయానం తప్ప అప్పుడు చెయ్యగలిగేదేం ఉండదు. అందుకే ఈవయసులోనే అనుభవించాలి. వయసుండగానే ఏ ముద్దుముచ్చటన్నా! ఆ తరవాతేం ఉంటే మాత్రం ఏం ప్రయోజనం? నాకు మా అమ్మా-నాన్నల జీవితం నేర్పిన గుణపాఠం ఇదే! పొదుపు చేశారు. ఏం లాభం? ఏమీ అనుభవించలేకపోయారు. ఆతప్పు నే చెయ్యదలచుకోలేదు. అందుకే, కనీసం నా డబ్బు నాకొదిలెయ్. నా జీతం నా జీవితం నాది. నీ అర్ధనారిని నేను. అందుచేత నీది కూడా నాదే. సగం అనుకునేవు; పూర్తిగా.'

అదీ ఆమె తత్త్వం. అదీ మా దుబారా బతుకు. ఏం చెప్పమంటావు? అలా మాకొచ్చిందంతా ఎప్పటికప్పుడు హుళక్కే! మిగిలి చచ్చిందేం లేదు!

అయినా ఒక కొమ్ము కాయడానికి నువ్వున్నావు కదా కాళీ. అదే నా ధీమా! నువ్వు మాకు చేతి సాయం చెయ్యడమే కాకుండా మా ప్రక్క ఫ్లాట్ మీరే కొంటున్నారని చెప్తే, ఆమె కచ్చితంగా ఒప్పుకుంటుందని నా నమ్మకం! మరో దారి లేదని అర్థం చేసుకుంటుంది. ఈ ఫ్లాట్‌కే తలొగ్గుతుంది. ఏఁవంటావ్?"

ఏఁవంటాడు? మ్రాన్పడిపోయాడు కాళీ! అడగడం ఆలస్యం చేశానా అని మదనపడ్డాడు. చేతికొచ్చిందనుకున్న ఫ్లాట్ చెయ్యి జారిపోయింది. కల చెదిరిపోయింది. సందర్భం ఇలా వచ్చింది. పచ్చి వెలక్కాయ గొంతులో పడింది.

మెల్లిగా ఎలాగోలా గొంతు పెగుల్చుకుని తడబడుతూ, అసలు విషయం చెప్పాడు. అలా అప్పుడు నాలిక జారాడు. కక్కలేక మింగలేక ఇన్నాళ్ళు పడుతున్న బాధ వెళ్ళగక్కాడు.

"నీకు తెలియనిదేముంది విక్రమ్. పేరుకి మేము ఇద్దరం సంపాదిస్తున్నాం. కాని, నిజానికి నా ఒక్కడి జీతమే అన్నిటికీ ఆధారం. అలాంటప్పుడు నేనెలా ఈ ఊబిలోకి దిగగలను? మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ మాత్రమే అయితే, ఎలాగోలా కిందామీదా పడి కట్టెయ్యగలను. అంతేకాని, ముందు కట్టాల్సిన డిపాజిట్ అవీ ఎక్కడ్నుంచి తేనూ? అదీ లక్షల్లో? నావల్ల కాదు. పోనీ మావాళ్ళక్కాని మా అత్తవారిక్కాని ఏవైనా ఉన్నాయా అంటే ఏలుకోడానికి కాదుకదా కనీసం ఎత్తుకోడానికైనా ఏ ఊళ్ళూ లేవు. ఇంకా నిన్నే అడగాలనుకున్నాను." అని మొహం వేలాడేశాడు.

ఈసారి ప్రూన్పడిపోవడం విక్రమ్ వంతయింది. 'ఆదుకుంటాడనుకుంటే, ఆడుకుంటాడేంటీ? చుక్కెదురయ్యిందేంటీ?' అని పరిపరివిధాల చింతించాడు.

ఇద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. చే సేదం లేక తెల్ల మొహాలు వేశారు. వెనక్కి తిరిగారు.

విక్రమ్ మొహం వేళ్ళాడేసుకుని ఇంటికి చేరడంతో, అతడి అర్ధనారి (సగభాగం) 'ఏమైందండి అలా ఉన్నారు! ఇళ్ళ రేట్లు పెరిగిపోయాయా?' అనడిగింది.

'ఉహుఁ! మనం అనుకున్నట్టే అన్నీ కుదిరాయి. డిపాజిట్‌కే ద్రవ్యం కుదరట్లేదు.' అని, కాళి ఎలా తమ ఆశల మీద నీళ్ళు జల్లేసిందీ చెప్పాడు.

ఆమె, 'కొంపదీసి కాళీకి మనకి సహాయం చెయ్యడం ఇష్టం లేక కథలు చెప్పడం లేదు కదా! అయినా ఫరవాలేదు! మనీ అనేది ఎలాటి వస్తువంటే, మనదగ్గర లేకపోయినా, మనచుట్టూరా చచ్చేంత పడివుంటుంది. సమయానికి అడుగు అడుక్కో దోచెయ్! తప్పేంకాదు. తప్పేదిలేదు! కాళీ కాకపోతే మరో దగ్గర సాధించవచ్చు. పదండి పొత్తు కుదిరితే సొత్తు మనదే!' అని ధైర్యం చెప్పింది. ఒక ఐడియా ఇచ్చింది. బలవంతంగా విక్రమ్‌ని బయల్దేరదీసింది. అతడు అనుమానంగా అర్ధమనస్కుడై (సగం మనసుతో) అర్ధనారి వెంట నడిచాడు

ఈలోగా కాళీ అప్పుకోసం చెప్పులరిగేలా ఊరంతా తిరిగాడు. చివరికి కాళ్ళతో పాటు మొహం కూడా వేళ్ళాడేసుకుని ఇంటికి చేరాడు. సోఫా మీద మాఁవగారు కాలిమీద కాలేసుక్కూర్చుని కాలూపుతూ కనిపించారు. అది చూసి ఒకప్పుడు చండి, వాళ్ళ అమ్మానాన్నల గురించి చెప్పినవి మళ్ళీ గుర్తొచ్చి ఈర్ష్యతో ఒళ్ళుమండిపోయింది కాళికి. అరికాలి మంట నెత్తికెక్కింది. అయినా మామూలే, ఏంచెయ్యలేకపోయాడు. మొహం చేటంత చేసుకుని 'బాగున్నారా!' అని సభ్యతగా పలకరించి తన గదిలోకెళ్ళాడు.

చండి 'ఏమైందండీ, కాయా పండా?' అనడిగింది.

'బూడిద!' అనబోయి, మరోలా 'పండే! విభూతిపండు!' అన్నాడు చికాగ్గా. 'పణంకోసం నాప్రాణం పణంగా పెడతానన్నా ఎక్కడా పుట్టలే! చివరకి దుడ్డుకోసం దొడ్డిదార్లు తొక్కడానిక్కూడా సిద్ధమయా. ప్చ్! దుడ్డు తిరగేసారేగాని, దొరకలే! ఋణంకోసం దారుణంగా, తొక్కని గుమ్మాలన్నీ తొక్కా! దాతలే

కరువయ్యారనుకున్నానిన్నాళ్ళూ ఈలోకంలో! ఋణదాతలు సైతం మాయమయ్యారని ఈరోజే తెలిసింది! ఏం చేస్తాం! మంచి అవకాశం, టాక్స్ డిడక్షన్ ఎగ్గొట్టొచ్చు, అద్దెల బాధనుంచి తప్పించుకోవచ్చు అనుకున్నా, సెకండ్-హ్యాండుదైనా, చిన్నదైనా సరే మనదంటూ ఒక కొంప ఏర్పడుతుందనుకున్నా. అంతే! ఈజన్మకింతే ప్రాప్తం! ఇక ఇళ్ళవేట ఈరోజుతో సరి!' అన్నాడు నిరాశగా చతికిలబడుతూ కాళీ.

వెంటనే చండి, 'అలా గాలి తీసేసిన బెలూన్‌లా అయిపోతారేంటండీ! నాకంతా తెలుసు! డిపాజిట్‌కి మీదగ్గరున్నది సరిపోదని తెలుసు. ఇందాకలే విక్రమ్, అతడి భార్య మనింటికి వచ్చారు. అది చెబ్దామనే మీకోసం ఎదురుచూస్తున్నాను.' అనేసరికి కాళీ మొహం విప్పారింది. నిండా గాలి నింపిన బెలూన్‌లా పొంగిపోయింది.

ఆతృతగా 'బిల్డర్‌కి మొదట చెల్లించాల్సిన ముడుపు విక్రమ్ వాళ్ళు  సర్దుతామన్నారా?' అనడిగాడు.

చండి, 'అబ్బ! చెప్పేది పూర్తిగా వినండి.' అని అసలు సంగతి అప్పుడు చెప్పనారంభించింది. కాళీకి కలవరం మొదలయ్యింది.

'కావలసిన డిపాజిట్‌కి సరిపడా, వాళ్లకోసం కూడా మనల్నే ఎక్కడన్నా చూడమని రిక్వెస్ట్ చేసింది.'

అంతే! బెలూన్ టప్‌మంది. నీరు కారిపోయాడు కాళీ. చండి చెబుతున్న మాటలు చెవిలో పడుతున్నాయి కాని బుఱ్ఱకెక్కట్లేదు. ఆమె అదేం గమనించకుండా చెప్పుకుపోతోంది.

'విక్రమ్ భార్యకి మనల్ని చూసి బుద్ధి వచ్చిందిట. మనం ఒక ఛాన్సిస్తే, తనుకూడా నాలా అర్థ-నారిలా డబ్బుమనిషిలా మారిపోతానంది! నెలనెలా తన జీతంలోంచి పైసా పైసా పొదుపు చేసి వేగం బాకీ తీర్చేస్తానని హామీ ఇచ్చింది.

మిమ్మల్ని అడిగి చెప్తానన్నాను. ఏమంటారు? ఇన్నాళ్ళూ నే చేసిన సేవింగ్స్‌లోంచి తీద్దామా?' అంది కాళీ కళ్ళల్లోకి చూస్తూ.

ఒకక్షణం చండి అంటున్నదేంటో అర్థం కాలే. దిగ్భ్రమతో ఆమెపై పే చూస్తూ ఉండిపోయాడు, కాళీ!

స్పష్టం చేస్తూ ఆమె, 'ఇలాటి రోజుకోసమనేగా నేనలా అర్థ-నారిలా కర్కశంగా ప్రవర్తించి మీ మనసు కష్టపెట్టింది. ఐయామ్ సారీ!' అంది.

తమకే కాక విక్రమ్ వాళ్ళ డిపాజిట్‌కి కూడా సరిపడినంత ఆర్థిక సహాయం చెయ్యడానికి చండి సిద్ధపడిందని అప్పటికి అర్థమయింది కాళీకి.

అంతే! ఆనందం పట్టలేక ఉబ్బితబ్బిబయాడు. అసలుసిసలైన అర్ధనారిలా మారిన తన అర్థ-నారిని అమాంతం ఎత్తి గిరగిరా తిప్పి ఉక్కిరిబిక్కిరి చేశాడు.

అక్కడ విక్రమ్ కూడా అట్నుంచి ఇటు అర్థనారిలా మారిన అర్ధనారిని చూసి అదే పని చేస్తున్నాడని  ఇక్కడ కాళీకి తెలీదు.

చిన్న మాట:

ఐదు దశాబ్దాల క్రితం ఒక పెద్దతను నా పేరులో ఎత్తి చూపిన అచ్చుతప్పు, ఈ కథకి ప్రేరణ.

ఏం చెయ్యను! అప్పటికే నా పేరు తప్పులతడకతో సార'ధి' గా చలామణి అయిపోయింది. ఆ రోజుల్లోనే ఒకసారి నా స్నేహితుడొకడు నా మీద కోపంతో, 'పార్ థూ' అని అరిచాడు. ఎంతో సంతోషం వేసింది. 'ఇన్నాళ్టికి నువ్వొక్కడివి నా పేరు సరిగా పలికేవురా!' అని వాణ్ణి కౌగిలించుకున్నంత పని చేశాను. హడలిపోయి పారిపోయాడు వాడు. అది వేరే విషయం.

ఆ తరవాత ఐదు దశాబ్దాలలో నేను గమనించింది వింటే, చాలామంది 'నిజమా!' అని ఆశ్చర్యపోవచ్చు.

నిజానికి అర్ధము (ధ వత్తు) అంటే సగము అని (ఉదా. అర్ధనారీశ్వరుడు, అర్ధరాత్రి, అర్ధచంద్రుడు, అర్ధవ్యాసం, అర్ధరూపాయి, అర్ధగంట వగైరా), అర్థము (థ వత్తు) అంటే శబ్దార్థం, ధనం, కారణం, వగైరా అని అర్థం (సగం కాదు). 'ధ' శబ్దానికి బదులు 'థ' శబ్దం, 'థ' శబ్దానికి బదులు 'ధ' శబ్దం ఉపయోగించకూడదు. అది తప్పు. అనర్థం! ఇది అందరికీ తెలిసిందే.

అయినప్పటికీ కొంతమంది తెలుగువారు మాత్రమే 'ధ', 'థ' ల ఉచ్చారణని పట్టించుకుని కథ, రథం, స్వార్థం, గ్రంథం, లాటి పదాల్ని సరిగా పలుకుతుంటారు. నిజానికి మన వర్ణమాలలో ఉన్నన్ని అక్షరాలు మరే భాషలోను లేవు. అయినా చాలామంది కన్నడిగలు, మళయాళీలు, తమిళులు ఈ అక్షరాల్ని స్పష్టంగా పలుకుతారు. చాలామంది తెలుగువారు మాత్రం, "మన మాతృభాషే కదా, మనం ఎలా పలికినా చెల్లుతుంది" అనే నిర్లక్ష్య ధోరణో ఏమో గాని, ఎదురుగా స్పష్టంగా 'థ' కానీ 'థ వత్తు ' కానీ రాసి ఉన్నా, కనిపిస్తున్నా, నిస్సంకోచంగా నిర్భయంగా కధ, రధం, స్వార్ధం, గ్రంధం అని 'ధ'వే పలుకుతుంటారు.

అయినా మన తెలుగువారికున్న ఎడాప్టబిలిటీ, గ్రహణశక్తీ, క్షమాగుణం ఎంత ఎక్కువంటే; మన భాషని ఎదుటివాడు ఖూనీ చేసేస్తున్నా, అపభ్రంశం చేస్తున్నా ప్రతిఘటించం! అవతలివాడి బాధని అర్ధం (మరోసారి చెప్తున్నా సగం కాదు) చేసేసుకుంటాం. సర్దుకుపోతాం. అదీ మన గొప్పతనం!

అర్ధం, అర్థం ఈ రెండు మాటల్ని ప్రయోగించి రాయాలనే తాపత్రయంతో చేసిన చిన్న ప్రయత్నమే ఈ కథ. 'ధ, థ' శబ్దాల అర్థాలలోని భేదమే ఈ కథకు ప్రాణం!

❖❖❖❖❖

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

299 Elizabeth Street, Sydney

1800 44 55 20

Multilingual staff available, many Indian languages spoken

centralequity.com.au

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Price as at 28/6/2018 until sold.*